ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 102 ఆదివారం 29 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 102 Sunday 29 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం

- హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనంపై సభలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడి
- ప్రజాప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు నిర్ణయం తీసుకున్నామన్న ముఖ్యమంత్రి
- మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించామన్న సీఎం రేవంత్ రెడ్డి
- మెట్రో ఫేజ్-2బీ 86.1 కి.మీ మేర నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని వెల్లడి



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 28 :**
హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి హైదరాబాద్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలి పారు మెట్రో విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వా ధీన ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.మెట్రో - మిగతా 2 లో

## మూసీ తీరంలో ఆధ్యాత్మిక శోభ ఓంకారేశ్వర ఆలయ శంకుస్థాపన



2 లో

- రూ.700 కోట్లతో ఓంకారేశ్వర ఆలయం..శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా మంచిరేవులలో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం
- 8 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- మూసీ నది మధ్యలో 100 అడుగుల శివుడి విగ్రహం ఏర్పాటు.. పర్యాటక సౌకర్యాల కల్పన



2 లో

## కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందన్న బండి సంజయ్
- కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శ
- రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష సమాజం తలదించుకునేలా ఉందని మండిపాటు

## హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు

- బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హర్మూజ్ దాటినట్లు వెల్లడి
- అంతర్జాతీయ జలాల్లోకి రెండు నౌకలు ప్రవేశించాయన్న భారత వర్గాలు
- 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ రాక



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 28 :**
భారతీయ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హర్మూజ్ జలసంధిని దాటాయి. శక్రవారం నాడు దుబాయ్ రస్అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే.ఎల్పీజీని తీసుకువస్తున్న రెండు నౌకలు సురక్షితంగా హర్మూజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ వస్తోంది. ఈ రెండు నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి - మిగతా 2 లో

## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై యుద్ధం ప్రభావం పడిందన్న ప్రధాని
- ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడిందని వెల్లడి
- ఇంతటి సంక్షోభం సమయంలోనూ అభివృద్ధి కొనసాగుతోందని ఉద్ఘాటన



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 28 :**
పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచంలోని ప్రతి దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందని అన్నారు. ఈ యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత - మిగతా 2 లో



2 లో

## రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్
- ఐపీఎల్ 2026 సీజన్ షురూ
- సోషల్ మీడియాలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పోస్టు
- సోషల్ మీడియా వేదికగా సాగుతున్న బెట్టింగ్‌పై ప్రత్యేక నిఘా
- బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు

## పెట్రోల్, డీజిల్ కొరతపై ఆందోళన అవసరం లేదు

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ , వార్త సంధ్య :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ సరఫరాలపై ప్రజల్లో ఏర్పడిన ఆందోళనలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని ప్రజలు వదంతులను నమ్మవద్దని సూచించారు.గత వారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేదని చెప్పడం, కొంతసేపు పంపులను మూసివేయడం వంటి ఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. అయితే ఈ పరిస్థితులు తెలంగాణకు మాత్రమే పరిమితం కావని, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం మరియు అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం




కారణంగా ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని వివరించారు. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో - మిగతా 2 లో

# అమరావతే నవ్యాంధ్ర రాజధాని

## ఇక అమరావతిని అంగుళం కూడా కదిలించలేరు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని చంద్రబాబు విమర్శ
- 2028 నాటికి రాజధానిలోని కీలక నిర్మాణాలు పూర్తి చేస్తామని వెల్లడి
- అమరావతిలో విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ఒకే రాజధాని, మూడు ప్రాంతాల అభివృద్ధి తమ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 28 :**
ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతేనని, దీనిని ఎవరూ తాకలేరని, అంగుళం కూడా కదిలించలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో, శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిపై గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని, ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యాలను సుదీర్ఘంగా వివరించారు.

**చారిత్రక నేపథ్యం.. తెలుగుజాతి ఆత్మగౌరవం**
అమరావతికి వందల ఏళ్ల చరిత్ర ఉందని, శాతవాహనులు ఇక్కడి నుంచే పాలన సాగించారని చంద్రబాబు గుర్తు చేశారు. బ్రిటిష్ మ్యూజియంలో సైతం అమరావతి గ్యాలరీ ఉండటమే దీని ప్రాశస్త్యానికి నిదర్శనమని అన్నారు. - మిగతా 2 లో

**అసెంబ్లీలో ముక్తకంఠంతో చెప్పిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

- అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానం
- శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు
- రాజధాని అమరావతి చట్టబద్ధతపై అభిప్రాయాలను సభలో తెలిపిన బీజేపీ, జనసేన ప్రజాప్రతినిధులు
- రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తీర్మానం చేసేందుకు రాష్ట్ర శాసనసభ ప్రత్యేకంగా సమావేశం
- అనంతరం అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై సభలో చర్చ కొనసాగింది
- “ఒక ప్రాంతం కోసం కాదు. రాష్ట్ర ప్రజలందరి కోసం రాజధాని నిర్మాణం - మంత్రి నాదెండ్ల మనోహర్
- అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని జనసేన నిర్ణయం




**వార్త సంధ్య, అమరావతి, మార్చి 28 :**
రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తీర్మానం చేసేందుకు రాష్ట్ర శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. ఉదయం సభ ప్రారంభం కాగానే తీర్మానాన్ని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారు. విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో ‘ఎట్ అమరావతి (అమరావతిలో)’ అన్న పదాన్ని చేర్చాలని తీర్మానించారు. సెక్షన్ 5కి సంబంధించి విభజన చట్టంలో ఇచ్చిన వివరణలో ‘ఏపీ సీఆర్‌డీఏ చట్టం-2014 ప్రకారం నోటిఫై చేసిన కేపిటల్ సిటీ ప్రాంతాలతో సహా అమరావతి’ అని చేర్చాలని ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై సభలో చర్చ కొనసాగింది.ఈ సందర్భంగా అమరావతికి - మిగతా 2 లో

# సంపాదకీయం

## సంక్షోభ సమయం



పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగానే ఉండబోతున్నదనీ, అది దీర్ఘకాలం కొనసాగుతుందనీ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సంకేతాలు సహజంగానే అందరినీ కలవరపెడతాయి. ఆయన సోమవారం లోక్‌సభలో, మంగళవారం రాజ్యసభలో చేసిన ప్రసంగాల్లో ఆరేళ్ల క్రితం కోవిడ్ రోజుల నాటి పరిస్థితులతో వర్తమాన స్థితిని పోల్చారంటే దేశం ముున్ముందు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొనాల్సి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి 23 రోజుల క్రితం ఇరాన్‌పై ప్రారంభించిన యుద్ధం ట్రంప్ తాత్కాలిక విరామం ప్రకటన తర్వాత ఆగిన సంకేతాలు కనబడినా, యుద్ధ విరమణ ఉండబోదన్న ఇజ్రాయెల్ తీరు చూస్తే అందరిలోనూ సందేహాలు కలుగుతున్నాయి. అంతేకాదు... అటు ఇరాన్ సైతం అమెరికాతో చర్చించలేదని చెబుతోంది. చివరకు అదేమవుతుందన్న సంగతలా ఉంచితే, ఇప్పటికే ప్రపంచంతోపాటు మనమూ సంక్షోభంలో చిక్కుకుపోయామని తెలుస్తూనే ఉంది. క్షణక్షణం మాట మార్చే ట్రంప్‌ను ఇరాన్‌తోపాటు ప్రపంచ ప్రజానీకం కూడా పెద్దగా విశ్వసించలేదుగానీ... స్టాక్ మార్కెట్లు మాత్రం నమ్మదల్చుకున్నట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి. మార్కెట్లన్నీ మంగళవారం ఉత్సాహంతో ఉరకలెత్తాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఒక్కసారిగా 10 శాతం పడిపోయాయి. కానీ ఈ ధోరణి దీర్ఘకాలం కొనసాగటం అనుమానమే.యుద్ధంపై కేంద్రం నుంచి వెలువడిన ఈ తొలి ప్రకటన సాధారణ జనంలో కొద్ది రోజులుగా ఉన్న భయాందోళనలు నిర్హేతుకం కాదని సూచిస్తోంది. ఆర్థిక, జాతీయ భద్రతా రంగాలతోపాటు మానవతారంగంలోనూ పెను సవాళ్లను ఎదుర్కొనబోతున్నామని ప్రధాని చెబుతున్నారు. మన ఆర్థిక ప్రగతికి ప్రధానంగా తోడ్పడే చమురు, సహజవాయువుల్లో సింహభాగం పశ్చిమాసియా నుంచే రావాలి. ఆ ప్రాంతం మామూలు స్థితికి చేరేదాకా ఆ రెండు దిగుమతులపైనా అనిశ్చితి కొనసాగుతుంది. గల్ఫ్ దేశాల్లో భిన్న వృత్తి ఉద్యోగాల్లో ఉన్న కోటిమంది భారతీయుల్లో 3 లక్షల మంది ఇప్పటికే వెనక్కొచ్చారు. ఇరాన్ ప్రతిదాడుల వల్ల గల్ఫ్ దేశాల్లో మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. చమురు, గ్యాస్ ఎగుమతులు నిలిచిపోవటం వల్ల అవి గడ్డు పరిస్థితుల్లో పడ్డాయి. జనం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకీడుస్తున్నారు. తమ గ్యాస్ ఉత్పాదక క్షేత్రాన్ని చక్కదిద్దటానికి చాలా ఏళ్లు పట్టవచ్చని ఖతార్ అంటున్నది. కనుక గల్ఫ్‌లో ఉపాధి కల్పన మళ్లీ పట్టాలెక్కడం అంత సులభం కాదు.గల్ఫ్ సంక్షోభంతో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన స్థాయిలో ఎరువులు అందుతాయా అన్న సందేహాలున్నాయి. సాగుకు లోటురానీయబోమని మోదీ హామీ ఇవ్వడం అందుకే. ఆయన చెబుతున్న ప్రకారం కొన్ని శక్తులు ఈ సంక్షోభాన్ని స్వప్రయోజనాలకు వినియోగించుకునే ప్రయత్నం చేస్తాయి. అది ఆంతరంగిక భద్రతపై ప్రభావం చూపుతుంది. దేశం ఐక్యంగా ఉండి ఈ సంక్షోభాన్ని అధిగమించాలని ఆయన పిలుపునిచ్చారు.సాధారణ సమయాల్లో పెద్దగా చర్చకు రాని విదేశాంగ విధానం సంక్షోభ కాలంలో ముందుకొస్తుంది. మనది మోదీ వ్యక్తిగత విధానంగా మారిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. తమ కాలంలో ఎప్పుడూ ఇలా లేదని కూడా చెబుతున్నారు. కానీ నాటి ద్విధ్రువ ప్రపంచం ఏకధ్రువ ప్రపంచంగా మారింది. అప్పుడు అలీన విధానం అని చెప్పుకున్నామేగానీ సోవియెట్‌కు సన్నిహితంగా మెలిగాం. అప్పట్లో అమెరికాపై దూకుడు ప్రదర్శించటం అందులో భాగమే.నిజంగా తటస్థంగా ఉన్నట్టయితే హంగేరీ (1956), జెకొస్లోవేకియా(1968), అఫ్గాన్(1979)లపై సోవియెట్ దురాక్రమణకు దిగినప్పుడు ఖండించి ఉండేవాళ్లం. మారిన పరిస్థితుల్లో భిన్న దేశాలపై వేర్వేరు అంశాల్లో ఆధారపడి ఉన్నామన్నది కాదనలేని సత్యం. నిజానికి అన్ని దేశాల పరిస్థితీ అదే. చైనా, రష్యాలు ఇరాన్‌కు గట్టి మద్దతుదార్లుగా నిలిచినా ఆపత్సమయంలో అవి తటస్థంగానే ఉండిపోక తప్పలేదు. ఉక్రెయిన్‌కు అమెరికా సాయం చేయటాన్ని చూపి, కనీసం రష్యా ఇరాన్‌కు నిఘా సమాచారాన్ని ఇచ్చింది. పరిస్థితులు ముున్ముందు మరింత సంక్లిష్టంగా మారినా మారొచ్చు. ఈలోగా మన రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే మెరుగైన విదేశాంగ విధానం రూపుదిద్దుకుంటే మంచిది.

# అమరావతే నవ్యాంధ్ర రాజధాని

**మొదటిపేజీ తరువాయి –** చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై బీజేపీ, జనసేన ప్రజాప్రతినిధులు వారి అభిప్రాయాలను సభలో తెలిపారు. 'అమరావతే నవ్యాంధ్ర రాజధాని. అమరావతి రాజధానిగా ఉంటేనే రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది' అని మంత్రులు, ఎమ్మెల్యేల ముక్తకంఠంతో చెప్పారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "ఒక ప్రాంతం కోసం కాదు. రాష్ట్ర ప్రజలందరి కోసం రాజధాని నిర్మాణం జరుగుతుంది. వైఎస్సార్సీపీ చేసిన 3 రాజధానుల కుట్రను జనసేన తరపున వ్యతిరేకించాం. రైతులకు కౌలు ఇవ్వకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. పవన్‌కల్యాణ్ రాజధానికి వస్తే ముళ్లకంచెలు వేసి అడ్డుకున్నారు. రైతులను పరామర్శించకుండా అపి ఇబ్బంది పెట్టారు. అమరావతి రాష్ట్ర ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం. రాష్ట్ర విభజనతో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు రైతులు అండగా నిలిచారు. జగన్, వైఎస్సార్సీపీ నేతలు చేసిన అరాచకం ప్రజలందరికీ తెలియజేయాలి. రాజ్యాంగ ప్రక్రియ, అసెంబ్లీ విధానాలు పాటించకుండా వైఎస్సార్సీపీ వ్యవహరించింది" అని విమర్శించారు.

**ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా నిర్ణయం :** "అభివృద్ధి విషయంలో రాజకీయ కోణంతో ఆలోచించి వైఎస్సార్సీపీ ఇబ్బంది పెట్టింది. అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని జనసేన నిర్ణయం తీసుకుంది. పవన్‌కల్యాణ్ కూడా ఇదే విషయాన్ని అన్నిచోట్లా స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా నిర్ణయం జరిగింది. సభ అభిప్రాయం తెలుసుకోకుండా కేంద్రం నిర్ణయం తీసుకోవటంతో రాష్ట్రానికి నష్టం జరిగింది. రాష్ట్ర విభజన బిల్లును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశాం. మొదటి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఏపీని విడగొట్టవద్దని చెప్పాం. చట్టంలో ఉన్న విధివిధానాలను కూడా పట్టించుకోకుండా చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి మంచి రాజధాని ఉండాలని చంద్రబాబు భావించారు. ప్రధాని నరేంద్రమోదీ కూడా వచ్చి అమరావతిని ఆశీర్వదించారు. ఏకైక రాజధాని అమరావతి కోసం జనసేన తీవ్రంగా ప్రయత్నించింది. కూటమి విజయం తర్వాత మన బాధ్యత మరింతగా పెరిగింది. అమరావతి తీర్మానం సాంకేతిక అంశం కాదు మనోభావాలకు సంబంధించింది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

**2019లో రాష్ట్రంలో వైఎస్సార్సీపీ వైరస్ :** మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, " 2019లో ఒక వైరస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అనంతరం ఆ వైరస్ విధ్వంసం సృష్టించింది. ఐదేళ్లలో 50 ఏళ్ల విధ్వంసం చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో అభివృద్ధి అటకెక్కింది. ప్రజల మధ్య వైషమ్యాలను వైఎస్సార్సీపీ రెచ్చగొట్టింది. ప్రస్తుతం అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేసేలా పరిపాలిస్తున్నాం. పవన్‌కల్యాణ్ నటించిన ఒక సినిమాలో అబద్ధాలు మాట్లాడితే ఆకులు రాలుతాయి అనే డైలాగ్ ఉంది. ఒకవేళ జగన్ కూడా నల్లమలకు వెళ్లి మాట్లాడితే అక్కడి చెట్లన్నీ మోడుబారిపోతాయి" అని సత్యకుమార్ విమర్శించారు.

**రాజధాని విషయంలో చిక్కులు ఉండవు :** ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ, "రాష్ట్ర విభజనను చాలామంది వ్యతిరేకించారు. రాజధాని విషయంలో శివరామకృష్ణన్ కమిటీ సూచనలు చేసింది. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో అమరావతిని చేర్చాం. అమరావతి రాజధాని విషయంలో చిక్కులు ఉండవని సూచిస్తున్నా. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని గట్టిగా నమ్ముతున్నా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అమరావతి కేంద్రంగా మారనుందని విశ్వసిస్తున్నా" అని సుజనాచౌదరి స్పష్టం చేశారు.

**ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తులు చంద్రబాబు, పవన్ :** బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, "అమరావతి ప్రస్తావనలో భూములు ఇచ్చిన రైతులను తలచుకోవాలి. 2019–24 మధ్య రాష్ట్రంలో రాక్షస పరిపాలన జరిగింది. శ్రీలంకలో రావణాసురుడి పాలనలోనూ అంత దుర్మార్గం జరిగి ఉండదు. కేంద్ర సహకారంతో అమరావతిని చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పునర్నిర్మిస్తోంది. రాష్ట్రంలో అభివృద్ధిని వికేంద్రీకరించి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకొస్తున్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం, గూగుల్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిత్తల్ లాంటి సంస్థలు వస్తున్నాయి. రైల్వే జోన్ కూడా ఏర్పాటవుతోంది, రోడ్లు, రైల్వే, పోర్టుల ద్వారా పెట్టుబడులు వస్తున్నాయి. అమరావతి ఓ గ్రీన్ ఫీల్డ్, నాలెడ్జి సిటీగా, ప్రపంచానికే క్వాంటం క్యాపిటల్‌గా తయారవుతుంది.రాష్ట్రానికి కేంద్రం అన్నివిధాలుగా సహకారం అందిస్తోంది. ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తులు చంద్రబాబు, పవన్. జగన్ మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు" అని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు.జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, " రాజధాని విషయంలో మనం మొదటి నుంచి ఇబ్బందులు పడుతున్నాం. చంద్రబాబు, పవన్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి జరుగుతోంది. ప్రజాస్వామ్య విలువలు ఏమాత్రం గౌరవించలేని ప్రతిపక్షం ఇక్కడ ఉంది. అమరావతికి ఒప్పుకుని ఆ తర్వాత మాట మార్చిన చరిత్ర గత పాలకులది. చరిత్రలో ఎక్కడా రైతులు ఇంత భారీ స్థాయిలో భూములు ఇచ్చింది లేదు. రైతుల త్యాగాలకు శాసనసభ ధన్యవాదాలు తెలపాల్సి ఉంది" అని వెల్లడించారు.

# పెట్రోల్, డీజిల్ కొరతపై ఆందోళన అవసరం లేదు

**మొదటిపేజీ తరువాయి –** భారత్ ఇతర దేశాలపై కొంతవరకు ఆధారపడాల్సి వస్తోందని, అందువల్ల ప్రపంచ పరిస్థితుల ప్రభావం దేశంపై పడటం సహజమని పేర్కొన్నారు. అయినప్పటికీ భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటూ దేశీయ రిఫైనింగ్ సామర్థ్యాన్ని పెంచుతూ, విదేశాల నుండి అవసరమైన ఇంధనాన్ని దిగుమతి చేసుకునే చర్యలను విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సమస్యలు ఎదురవుతున్న సమయంలో కూడా భారత ప్రభుత్వం ఇతర దేశాల నాయకులతో నిరంతరం చర్చలు జరుపుతూ దేశానికి అవసరమైన ఇంధనం కొరత రాకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైతే అంతర్జాతీయ ధరలను చెల్లించి అయినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సరఫరాలను కొనసాగించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.




దేశంలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగం కూడా పెరుగుతోందని, గతంలో కట్టెలు మరియు కిరోసిన్ వినియోగించిన ప్రజలు ఇప్పుడు ఆరోగ్య పరిరక్షణ కోసం ఎల్పీజీ గ్యాస్ వైపు మళ్లారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఉజ్వల పథకం" ద్వారా గ్రామీణ ప్రాంతాల పేదలు, చిన్న రైతులు గ్యాస్ సిలిండర్లు పొందుతూ సబ్సిడీ ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు.ఇంధన వినియోగాన్ని తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం, రైల్వేలను విద్యుదీకరణ చేయడం వంటి చర్యలు చేపడుతోందని వివరించారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో అనవసర భయాందోళనలు పెరుగుతున్నాయని, పెట్రోల్ కొరత ఉందనే వదంతులు బంకుల వద్ద రద్దీకి కారణమయ్యాయని అన్నారు.ఆయిల్ కంపెనీల అధికారులు ఇప్పటికే తెలంగాణలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారని తెలిపారు.ప్రజలు శాంతంగా ఉండి వదంతులను నమ్మకుండా బాధ్యతతో వ్యవహరించాలని, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొంటేనే విజయాన్ని సాధించగలమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు

# ఇక అమరావతిని అంగుళం కూడా కదిలించలేరు

**మొదటిపేజీ తరువాయి –**

పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్రరాష్ట్రానికి అప్పుడే విజయవాడను రాజధాని చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు తెలుగువారిని 'మదరాసీలు' అని పిలిచేవారని, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని తెలిపారు. పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకుని తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా రాణించారని, తాను సైబరాబాద్ నిర్మించడం వల్లే నేడు తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.

**మూడు రాజధానుల కుట్ర.. జగన్‌పై చంద్రబాబు ఫైర్**

ఎన్నికలకు ముందు అమరావతికి జై కొట్టిన జగన్ మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానుల నాటకానికి తెరలేపారని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 'ఒక్క ఛాన్స్' పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన మొదలుపెట్టారని, అమరావతిని శ్మశానం, ఎడారి, ముంపు ప్రాంతం, వేశ్యల రాజధాని అంటూ దుష్ప్రచారం చేసి ప్రజల్లో విషం నింపారని మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలి తిరస్కరించి సెలెక్ట్ కమిటీకి పంపితే, నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్‌కు పంపి చట్టం చేయాలని చూశారని, కానీ హైకోర్టు జోక్యంతో రాజధానిని కాపాడుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు.రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని శాంతియుతంగా ప్రభుత్వానికి ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ల్యాండ్ పూలింగ్ జరగలేదని చంద్రబాబు అన్నారు. అలాంటి రైతులపై గత ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, అక్రమ కేసులు బనాయించి, మహిళలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చి, కాళ్లతో తన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు 1,631 రోజుల పాటు చారిత్రాత్మక పోరాటం చేశారని, 'న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు' పాదయాత్రతో తమ ఆవేదనను తెలియజేశారని కొనియాడారు. వైసీపీ అమరావతికి, ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిందని, అందుకే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారని వ్యాఖ్యానించారు.

**2028 నాటికి అమరావతి పూర్తి.. పనుల పునఃప్రారంభం**

ప్రజాతీర్పుతో రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు ప్రారంభమయ్యాయని చంద్రబాబు అన్నారు. అమరావతి పనులు ఇప్పటికే పునఃప్రారంభమయ్యాయని, దాదాపు రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2028 నాటికి అమరావతిలో ప్రధాన నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ట్రంక్ రోడ్లు 2027 మే నాటికి, అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్లు 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. శంకుస్థాపన చేసిన నగరంలో పనులు ఆగిపోయి, మళ్లీ పునఃప్రారంభించడం చరిత్రలో అమరావతిలోనే జరిగిందని అన్నారు.

**విధ్వంసకారులకు హెచ్చరిక.. మూడు ప్రాంతాల అభివృద్ధికి హామీ**

అమరావతి పనులు వేగవంతం అవుతున్న తరుణంలో ఇటీవల వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేశామని, అమరావతిలో ఎవరైనా విధ్వంసానికి పాల్పడాలని చూస్తే అది వారికి చివరి రోజవుతుందని గట్టిగా హెచ్చరించారు. తమ ప్రభుత్వ విధానం 'ఒకే రాజధాని – అన్ని ప్రాంతాల అభివృద్ధి' అని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి రీజియన్లను మెగా నగరాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖలో డేటా సెంటర్, అనకాపల్లిలో స్టీల్ సిటీ, రామాయపట్నం పోర్టు వంటి ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

**మొదటిపేజీ తరువాయి –** ఏర్పడిందని అన్నారు.ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి మన దేశాన్ని రక్షించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు, ప్రజలపై ఈ యుద్ధం భారం పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంతటి సంక్షోభ సమయంలో మన దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రశాంతతను పాటించాలని ప్రధాని మోదీ కోరారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయని అన్నారు.నోయిడాలోని జేవార్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టు మొదటి దశను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. రూ.11,200 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. ఆధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సహాయంతో 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయం రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.

## హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు

**మొదటిపేజీ తరువాయి –** చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌక గుజరాత్‌లోని వదినార్ పోర్టుకు చేరుకుంది.


# మూసీ తీరంలో ఆధ్యాత్మిక శోభ - ఓంకారేశ్వర ఆలయ శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు పడింది. హైదరాబాద్ శివార్లలోని గండిపేట మండలం మంచిరేవుల వద్ద రూ.700 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూసీ తీరాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మార్చే లక్ష్యంలో భాగంగా 8 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు.శృంగేరి శారదాపీఠం జగద్గురువుల సూచనల మేరకు ఈ ఆలయ డిజైన్‌ను ఖరారు చేశారు. ఆలయ ప్రవేశంలో 100 అడుగుల ఎత్తైన రాజగోపురం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక మండపాలు నిర్మిస్తారు. 207 అడుగుల పొడవైన మహామండపం, దానిని ఆనుకుని ఓంకారేశ్వర మందిరం



కొలువుదీరనుంది. యాదగిరిగుట్ట తర్వాత రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద గర్భాలయంగా ఇది నిలవనుంది. రామప్ప, యాదగిరిగుట్ట నిర్మాణాల్లో వాడిన నాణ్యమైన కృష్ణశిలతోనే ఈ ఆలయాన్ని కూడా నిర్మించనుండటం విశేషం.ఈ ప్రాజెక్టులో భాగంగా మూసీ నది మధ్యలో 100 అడుగుల భారీ శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. నదిపై చెక్‌డ్యామ్ నిర్మించి బోటింగ్ వంటి పర్యాటక సౌకర్యాలను కల్పించనున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 2,000 వాహనాలకు సరిపడా పార్కింగ్ వసతి, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి నేరుగా కనెక్టివిటీ కల్పిస్తారు. సమీపంలోని శతాబ్దాల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం ఉన్న గుట్టపైకి వెళ్లేందుకు అత్యాధునిక తీగల వంతెనను నిర్మించనున్నారు.ఈ ప్రాంతంలో ఇప్పటికే 1400 ఏళ్ల నాటి చాళుక్యుల కాలం నాటి మచిలేశ్వర ఆలయం, 800 ఏళ్ల నాటి కాకతీయుల వీరభద్రస్వామి ఆలయం ఉన్నాయి. చేప ఆకారంలో శివలింగం ఉండటంతో ఈ ఆలయానికి మచిలేశ్వరుడు అనే పేరు వచ్చింది. ఇప్పుడు నిర్మించబోయే అధునాతన ఓంకారేశ్వర ఆలయంతో ఈ ప్రాంతం ప్రాచీన, ఆధునికతల సంగమంగా మారి 'చిన్న శ్రీశైలం'గా ప్రసిద్ధి చెందుతుందని ప్రభుత్వం, భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం



**మొదటిపేజీ తరువాయి –** విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించినట్లు సభకు తెలిపారు. ప్రజారవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, ఈ నగరానికి అంతర్జాతీ యస్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు కావలసిన ప్రణాళికలను రచించామని అన్నారు. అనంతరం అసెంబ్లీలో మెట్రో స్వాధీనంపై తీర్మానం ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

**ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం: హరీశ్ రావు**

మెట్రో స్వాధీనంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఇది ఏకగ్రీవ తీర్మానం కాదని, ఏకపక్ష తీర్మానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యుల అభిప్రాయం తీసుకోకుండా ఏకగ్రీవంగా బిల్లును ఎలా ఆమోదింపజేస్తారని ప్రశ్నించారు. ప్రకటన చేసే హక్కు ఉంది కానీ, చర్చ లేకుండా సభ్యులంతా ఆమోదించినట్లు ధన్యవాదాలు చెప్పడం సరికాదని అన్నారు.

# కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని... అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ రాజకీ యాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

# రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా



**మొదటిపేజీ తరువాయి –** ఐపీఎల్ సీజన్ ప్రారంభ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు బెట్టింగ్ రాయుళ్లకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. క్రికెట్‌ను కేవలం ఆటలాగే ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్‌పై పూర్తిస్థాయిలో నిఘా పెట్టామని, ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.గతంలో వందలాది బెట్టింగ్ యాప్‌లను నిషేధించినప్పటికీ, నిర్వాహకులు కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలుగా ఈ దందా కొనసాగుతోందని ఆయన వివరించారు. కేవలం డబ్బు కోసం ఇలాంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రదేశాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పైనా ప్రత్యేక దృష్టి సారించామని కమిషనర్ పేర్కొన్నారు. బెట్టింగ్ కారణంగా అప్పులపాలై కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు తెచ్చుకోవద్దని ఆయన సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే, వెంటనే డయల్ 100కు గానీ, 94906 16555 వాట్సాప్ నంబర్‌కు గానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 28 :** ఈ స్కీం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉంది. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారు. దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉంది.. కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ స్కీం ను కూడా ప్రారంభించాం. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే అందుకే ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టింది అంగన్వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని వారికి పౌష్టికాహారం అందించాలి. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోంది మీ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు... సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి ఆరేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుంది పోష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి భవిష్యత్ లో అవే అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టింది.

## అసెంబ్లీ ప్రాంగణంలో అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ " తొలి ముద్ద" ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 28 :** హాజరైన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు. అంగన్వాడీ చిన్నారులకు ఇకనుంచి రెడీ టూ కుక్ ఫుడ్ ( ఉప్మా, కిచిడీ మిక్స్) ను బ్రేక్ ఫాస్ట్ గా అందించనున్న ప్రభుత్వం. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ కు మొబైల్ ఫోన్ ల పంపిణీ చేసిన సీఎం

## ఘనంగా శ్రీ సీతారాముల స్వామి వార్ల శోభ యాత్ర.

### రామాజీ పేట గ్రామంలో మంగళ హారతి లతో స్వగతం పలికిన మహిళలు.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 28(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీ పేట గ్రామంలో హనుమాన్ దీక్షలు చేపట్టిన హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున శ్రీ సితారామ స్వామి, ఆంజనేయులు స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ పురవీధుల్లో పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ గ్రామంలో శోభ యాత్ర చేశారు ఈ శోభయాత్ర లో ప్రతి వార్డులో మహిళలు మంగళహారతులు పూలమాలలు తో కొబ్బరికాయ లు కొట్టుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారి శోభా యాత్రలో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు కు పెద్ద ఎత్తున నీళ్ళు పోసుకుంటు చాల మంది భక్తుల వారి వారి ఇంటి ముందరి కి రాగానే స్వాముల అందరికీ కాళ్లకు జలాభిషేకం చేశారు.ఈ శోభా యాత్రలో నలభై ఒక్క రోజు ఇరువై ఒక్క రోజు మరియు పదకొండు రోజుల దీక్షా లు చేపట్టిన స్వాములు పాల్గొన్నారు. ఈ శోభా యాత్రలో జక్కుల గురు మల్లారెడ్డి, ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్, భంటి,నవీన్,అనుమల్ల సత్యనారాయణ,మగ్రి సురేష్, కుందురు రేవంత్, కట్కం సురేష్ ,రమేష్,రాజేందర్,నారాయణ, కమలాకర్,జగన్, ప్రవీణ్ నాగరాజు.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రాష్ట్ర ప్రథమ మహిళ శ్రీమతి జానకి శుక్లా, 2026 మార్చి 28న భద్రాచలంలోని సీతా రామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన శ్రీ రామ సామ్రాజ్య పట్టాభిషేకంలో పాల్గొన్నారు.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 28 :** శ్రీరాముని దివ్య పట్టాభిషేకంలో భాగంగా, ఆలయ సంప్రదా యం ప్రకారం గవర్నర్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇంతటి చారిత్రక, మత ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రంలో ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని వీక్షించడం తనకెంతో అదృష్టంగా భావిస్తున్నానని, ఈ ఆధ్యాత్మిక ఆనందాన్ని వ్యక్తం చేశారు గవర్నర్. శ్రీరాముని ఆదర్శాల శాశ్వత ప్రాము ఖ్యతను ఆయన నొక్కిచెప్పారు మర్యాద పురుషోత్తముడు ప్రదర్శించిన ధర్మం, కరుణ, సత్యం వంటి సద్గుణా లను అందరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు ఉదయం, గవర్నర్ భద్రాద్రి ఆలయంలోని ప్రధాన దేవతలను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విస్తృతమైన వేద పఠనం మరియు వైభవంతో పట్టాభి షేకం నిర్వహించిన ఆలయ పూజారులు, ఆశీర్వచనం ద్వారా గవర్నర్‌ను ఆశీర్వదించి, ఆయనకు ప్రసాదం సమర్పించారు. ఈ పర్యటనలో గవర్నర్‌తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు; గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిషోర్, ఐఏఎస్; దేవాదాయ శాఖ కమిషనర్; భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్; మరియు ఆలయ ఉన్నతాధికారులు ఉన్నారు.



భద్రగిరి మార్ట్ ప్రారంభం : ఈ పర్యటన సందర్భంగా, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థాపించ బడిన భద్రగిరి మార్ట్‌ను గవర్నర్ ప్రారంభించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (జనరల్) డేవిడ్, మార్ట్‌లో ప్రదర్శించబడిన వివిధ రకాల గిరిజన ఉత్పత్తుల గురించి గవర్నర్‌కు వివరించారు. గవర్నర్ ఆయన సతీమణి ప్రదర్శనలను పరిశీలించి, అనేక వస్తువులను కొనుగోలు చేశారు. తద్వారా గిరిజన కళాకారులకు, స్థానిక వ్యాపారాలకు తమ మద్దతును స్పష్టం చేశారు.

# పాత పద్ధతిలో మెడికల్ బోర్డును నిర్వహించాలని కోరుతూ పివికే5 గనిలో మొఖానికి నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేత్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేసిన కార్మికులు

కార్మికుల మెడికల్ అన్ ఫిట్ వల్ల సింగరేణి పై ఆర్థిక భారం పడిందని అసెంబ్లీ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేసిన కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలకు నిరసన తెలిపిన కార్మికులు

కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయుసి నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు




**వార్తసంధ్య,సింగరేణి, కొత్తగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులపై చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా శనివారం ఉదయం పివికే 5 గని కార్మికులు మొఖానికి నల్ల రిబ్బన్లు కట్టుకుని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు,అనంతరం అంబేత్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేశారు,కొత్తగూడెం ఏరియాలో పివికే 5 గని కార్మికులు వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వనకి నిరసనసెగ తగిలించి నల్ల రిబ్బన్లు మొఖానికి కట్టుకుని ప్లే కార్డ్స్ తో నిరసన తెలుపుతూ నల్ల సూర్యులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు,సింగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా సింగరేణి కార్మికుల కుటుంబల జీవితాలతో చలగటం అందుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనగా మొఖానికి నల్ల రిబ్బన్లు కట్టుకున్నారు.కార్మికుల మెడికల్ అన్ ఫిట్ వల్ల సింగరేణి పై ఆర్థిక భారం పడిందని అసెంబ్లీ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేసిన కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను ఖండిస్తున్నామని గని కార్మికులు నిరసన తెలిపారు,సింగరేణి కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయుసి నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు చేపట్టడం ఆశ్యపదమని, ప్రభుత్వానికి చిత్తా శుద్ధి ఉంటే కార్మికులకు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును నిర్వహించాలని,మరియు అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్స్ ను సర్ఫేస్ కన్వర్షన్ చేసి ఏరియాలో ఖాళీలు భర్తీ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు,పివికే 5 పిట్ కార్యదర్శి భుక్య రమేష్,ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్,అసిస్టెంట్ ఫిట్ సందీప్ సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్ మహేష్,సుమన్, కుమార్ రావు,జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ సంజీవ్, సుభాష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మణ్ జాయింట్ సెక్రెటరీ దేవ సింగ్, గణేష్,నరేష్,ఫక్రుద్దీన్,శివ, వినోద్,సురేష్, సంతానం,దాసరి శీను, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# రుద్రంపూర్ లో 'సేవ్ సింగరేణి' భారీ బైక్ ర్యాలీ: కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం



**వార్తసంధ్య, సింగరేణి,కొత్తగూడెం :** సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న 'సేవ్ సింగరేణి జాతా'లో భాగంగా రుద్రంపూర్ ప్రాంతంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్మికులు పాల్గొన్న ఈ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరియు ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు ప్రసంగిస్తూ యాజమాన్య తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే నూతన బొగ్గు బ్లాకులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని కోల్ ఇండియా తరహాలో కంపెనీయే భరించాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డును కొనసాగించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ ఒప్పందాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. శాసనసభలో సింగరేణి కార్మికుల గొంతుకగా నిలిచిన ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు గారి తీరును కొనియాడారు. "సింగరేణి మనుగడ కోసం, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు కోసం మరియు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కునంనేని సాంబశివరావు గారు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. కార్మికుల పక్షాన ఆయన చేస్తున్న పోరాటాన్ని ఆయన వివరించారు. మార్చి 30న ముగియనున్న ఈ జాతాలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఏకమై తమ హక్కులను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు అనంతరం




ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ అన్-ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లకు మరియు వివిధ కారణాలతో ఆగిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఎన్-1 సర్క్యులర్‌ను రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, లేదంటే సింగరేణి వ్యాప్తంగా కార్మిక గర్జన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జాతాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ లు వీరభద్రం, వై వి రావు, ముస్కే సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి,గట్టయ్య, సందేబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాము, గుమ్మడి వీరయ్య, హీరాలాల్,ఎంఆర్కె ప్రసాద్,కమల్, మధు కృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## ఉపాధ్యాయురాలి గా మారిన గ్రామ ప్రథమ పౌరురాలు..!



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 28(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి 5వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బిఎస్సి, బీ.ఈడీ పూర్తి చేసిన తలారి నాగమణి గతంలో మైతాపూర్ ఎంపీటీసీ గా పనిచేసి ప్రస్తుతం అదే గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికవడం విశేషం.

## సింగరేణి సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు పనివేళలో మార్పులు చేయాలి

ఎండల తీవ్రతకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి

కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 28 ( వార్త సంధ్య) :** సింగరేణిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో ఎండల తీవ్రతకు గురికాకుండా పని వేళల్లో మార్పులు చేయాలని, కార్మికులకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను సప్లై చేయాలని, రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని హాస్పటల్ ఏరియా తోపాటు ఇతర కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాల్లో కాంట్రాక్ట్ కార్మికుల తో కలిసి నిరసన తెలియజేశారు.

గత కొన్ని రోజుల నుండి ఎండలు తీవ్రంగా పెరగడంతో కాంట్రాక్ట్ కార్మికులు మిట్ట మధ్యాహ్నం రోడ్లపై పనులు చేస్తూ తీవ్ర అస్వస్థకు గురి అవుతున్నారని, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సింగరేణి యాజమాన్యం దీనిపై స్పందించాలని, రక్షణ చర్యలతో పాటు పనివేళ్లలో ప్రతి సంవత్సరం లాగా మార్పులు చేసి విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్, సంజీవరావు, రమణ, అప్పారావు, లక్ష్మి, కృష్ణవేణి, పద్మ, సుశాంత్, రామకృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రామక్కపేట రైతుకు డైరీ స్కీమ్ ద్వారా భరోసా



**దుబ్బాక ప్రతినిధి మార్చి 28(వార్త సంధ్య ) :** దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన రైతు గుంటి నరేష్‌కు చెందిన ఆవు ఆకస్మికంగా మరణించింది.

ఈ ఆవు కరీంనగర్ డైరీ ద్వారా ఇన్సూరెన్స్ చేయించబడిన కారణంగా, రైతుకు ?20,000 ఆర్థిక సహాయం అందనున్నది

.కరీంనగర్ డైరీకి పాలు సరఫరా చేసే రైతులకు

ఇలాంటి భరోసా ఇన్సూరెన్స్ పథకాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆవు మరణం అనంతరం

డైరీ మేనేజర్ సాయికుమార్, సూపర్‌వైజర్ వరుణ్ కుమార్, కార్యదర్శి గుంటి కనకరాజులు రైతు గుంటి నరేష్‌ను పరామర్శించి, ఆర్థికంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సెంట్ జార్జ్ ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ పంపిణీ




**హయత్ నగర్ వార్తా సంధ్య ప్రతినిధి, మార్చి 28:** స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమం సెంట్ జార్జ్ ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ప్రదానం చేసారు. ఇంటర్‌లో 90% పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఎంపిక చేయబడ్డారు మొత్తం లబ్ధిదారులు: 30 మంది విద్యార్థులు MBBS, B.Tech,B.Sc Nursing మొత్తం ?50 లక్షల విలువైన స్కాలర్‌షిప్ వి. వి. లక్ష్మీ నారాయణ,ఐ.పి.ఎస్ (మాజీ సి.బి.ఐ జాయింట్ డైరెక్టర్)చెక్కులను అందచేసారు.ముఖ్య అతిథి గా లయన్ డా. బి. విజయ్ రంగ పాల్గొన్నారు. అనంతరం, ఉన్నత విద్యలో అడుగుపెడుతున్న విద్యార్థులకు ప్రేరణనిచ్చే మోటివేషనల్ ప్రసంగాలు నిర్వహించబడ్డాయి.

## ఎంఎంసీ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించిన టీపీసీసీ చైర్మన్, మధుయాష్కి గౌడ్



**హయత్ నగర్ వార్తా సంధ్య ప్రతినిధి, మార్చి 28:** కర్మన్ ఘాట్ డివిజన్ బైరమల్ గూడ లోని గండమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నిధులు మంజూరు చేయించారు. గతంలో గండమ్మ దేవాలయం వద్ద వర్షాకాలంలో వరద నీరు నిలుస్తూ స్థానికు లకు తీవ్ర ఇబ్బందికరంగా ఉండేది. స్థానికులు మధు యాష్కి గారిని సంప్రదించడంతో రూ. 42 లక్షల నిధులు మంజూరు చేయించి వరద నీటి పైపులైన్లను నిర్మించి సమస్యను తీర్చడం జరిగింది. క్రమం లో పైపులైన్ల పనుల వల్ల రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారింది. ఈ క్రమంలో నూతనంగా రోడ్డు నిర్మించి తమ సమస్య తీర్చాలని కాలనీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యారగోని ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యం లో స్థానిక ప్రజలు మధుయాష్కి ని కోరారు. ఈ క్రమంలో స్పందించిన ఆయన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి నూతనంగా రోడ్డు నిర్మించాలని సూచించడం జరిగింది. దీంతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 39 లక్షల నిధులను ఎంఎంసీ అధికారులు మంజూరు చేశారు.

## ద్వారకమై నగర్ సీనియర్ సిటిజన్ సభ్యులతో ముచ్చటించిన హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ వార్తా సంధ్య ప్రతినిధి, మార్చి 28:** హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ద్వారకమై నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనం నందు సీనియర్ సిటిజన్ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను వారి నుండి తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. అలాగే భవిష్యత్తులో కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సభ్యులతో అభిప్రాయాలను పంచుకున్నారు. సీనియర్ సిటిజన్‌ల సూచనలు ఎంతో విలువైనవని పేర్కొంటూ, వారి అనుభవం కాలనీ అభివృద్ధికి దోహదపడుతుందని కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు.

## జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు: కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, వార్త సంధ్య :** జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గ్యాస్ మరియు ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు అనవసరంగా బుకింగ్‌లు చేయడం లేదా అధికంగా కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం చేయవద్దని సూచించారు. గ్యాస్ బుకింగ్ చేసిన వినియోగదారులకు సిలిండర్లు నేరుగా ఇంటి వద్దకే సరఫరా చేస్తామని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు వెళ్లి వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. పెట్రోల్ బంకుల వద్ద రద్దీ సృష్టించకుండా అవసరానికి మాత్రమే ఇంధనం తీసుకోవాలని, క్యాన్లు లేదా బాటిల్స్‌లో పెట్రోల్, డీజిల్ ఇవ్వవద్దని బంకు నిర్వాహకులకు ఆదేశించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్, డీజిల్ కొరతపై ఆందోళన అవసరం లేదు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ , వార్త సంధ్య :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ సరఫరాలపై ప్రజల్లో ఏర్పడిన ఆందోళనలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని ప్రజలు వదంతులను నమ్మవద్దని సూచించారు. గత వారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేదని చెప్పడం, కొంతసేపు పంపులను మూసివేయడం వంటి ఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. అయితే ఈ పరిస్థితులు తెలంగాణకు మాత్రమే పరిమితం కావని, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం మరియు అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం కారణంగా ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని వివరించారు. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో భారత్ ఇతర దేశాలపై కొంతవరకు ఆధారపడాల్సి వస్తోందని, అందువల్ల ప్రపంచ పరిస్థితుల ప్రభావం దేశంపై పడటం సహజమని పేర్కొన్నారు. అయినప్పటికీ భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటూ దేశీయ రిఫైనింగ్ సామర్థ్యాన్ని పెంచుతూ, విదేశాల నుండి అవసరమైన ఇంధనాన్ని దిగుమతి చేసుకునే చర్యలను విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా సమస్యలు ఎదురవుతున్న సమయంలో కూడా భారత ప్రభుత్వం ఇతర దేశాల నాయకులతో నిరంతరం చర్చలు జరుపుతూ దేశానికి అవసరమైన ఇంధనం కొరత రాకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైతే అంతర్జాతీయ ధరలను చెల్లించి అయినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సరఫరాలను కొనసాగించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగం కూడా పెరుగుతోందని, గతంలో కట్టెలు మరియు కిరోసిన్ వినియోగించిన ప్రజలు ఇప్పుడు ఆరోగ్య పరిరక్షణ కోసం ఎల్పీజీ గ్యాస్ వైపు మళ్లారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఉజ్వల




పథకం" ద్వారా గ్రామీణ ప్రాంతాల పేదలు, చిన్న రైతులు గ్యాస్ సిలిండర్లు పొందుతూ సబ్సిడీ ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. ఇంధన వినియోగాన్ని తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం, రైల్వేలను విద్యుదీకరణ చేయడం వంటి చర్యలు చేపడుతోందని వివరించారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో అనవసర భయాందోళనలు పెరుగుతున్నాయని, పెట్రోల్ కొరత ఉందనే వదంతులు బంకుల వద్ద రద్దీకి కారణమయ్యాయని అన్నారు. ఆయిల్ కంపెనీల అధికారులు ఇప్పటికే తెలంగాణలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారని తెలిపారు. ప్రజలు శాంతంగా ఉండి వదంతులను నమ్మకుండా బాధ్యతతో వ్యవహరించాలని, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొంటేనే విజయాన్ని సాధించగలమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు

# చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న బస్సును ఢీకొన్న కారు, ముగ్గురు మృతి**

**వరంగల్ జిల్లాకు చెందిన దంపతులతోపాటు కుమార్తె మృతి**

**బెంగళూరు నుంచి తిరుమల వెళ్తుండగా ఘటన**




ఆగి ఉన్న బస్సుని కారు వెనుక నుంచి ఢీకొట్టిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన చిత్తూరు జిల్లాలో శనివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు వీరి కుమార్తె మృతి చెందింది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని శేషాపురం వద్ద ఈ ప్రమాదం జరిగింది.ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి: తెలంగాణలోని వరంగల్‌కు చెందిన శ్రీధర్‌రావు, లక్ష్మీ దంపతులు కుమార్తె ఆద్వికతో కలిసి బెంగళూరులో నివసిస్తున్నారు. వారు బెంగళూరు నుంచి కారులో తిరుమలకు వెళ్తున్నారు. పలమనేరు నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు శేషాపురం వద్ద ఆగి ఉండగా వెనుక నుంచి వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారిగా గుర్తించారు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# తెలంగాణకు చల్లని కబురు

**మూడు రోజుల పాటు వర్ష సూచన!**



గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు అంటే ఈ నెల 30వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. కొన్ని చోట్ల పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రధానంగా ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది.ఇదిలా ఉంటే.. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. పగలంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ఇబ్బందిపడిన నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. శనివారం కూడా నగరంలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దీంతో నగరంలో వాతావరణం మరింత చల్లబడనుంది.

# శ్రీవారి భక్తులకు అలర్ట్

**శ్రీవాణి ట్రస్టు టికెట్ల విధానంలో మార్పులు**

తిరుమల శ్రీవారి ఆన్ లైన్ కరెంటు బుకింగ్‌లో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు టికెట్ల జారీ విధానంలో టీటీడీ కీలక మార్పులు చేసింది. శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ల జారీ విధానంలో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇకపై విరాళం, దర్శనం టికెట్లకు వేర్వేరుగా కాకుండా ఒకే లావాదేవీలో డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త విధానం శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చింది.గతంలో భక్తులు మొదట రూ.10,000 విరాళం చెల్లించి, ఆ తర్వాత రూ.500 దర్శనం టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉండేది. ఈ ప్రక్రియలో విరాళం చెల్లింపు విజయవంతమైనా, సాంకేతిక కారణాల వల్ల దర్శనం టికెట్ ఖరారయ్యేలోపే కోటా పూర్తవడంతో చాలామంది ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు టీటీడీ, విరాళం రూ.10,000, టికెట్ ధర రూ.500 కలిపి మొత్తం రూ.10,500 ఒకేసారి చెల్లించేలా మార్పులు చేసింది.ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ కోటా కింద టీటీడీ ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు 800 శ్రీవాణి టికెట్లను విడుదల చేస్తుంది. భక్తులు ఒకే లావాదేవీలో గరిష్ఠంగా నాలుగు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ చెల్లింపుల ప్రక్రియ కోసం యూనియన్ బ్యాంక్‌తో టీటీడీ ఒప్పందం చేసుకుంది. యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌తో పాటు, మూడు నెలల ముందుగా అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం యథావిధిగా కొనసాగుతుంది.

# టెలిఫోన్ కాలనీలో అక్రమ నిర్మాణం వివాదం

**రోడ్డు హద్దులు ఆక్రమిస్తున్నారని ఆరోపణలు**

**అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

**నిర్మాణం నిలిపివేయాలని అసోసియేషన్ ఘాటు హెచ్చరిక**



**ఎల్బీనగర్, మార్చి 28 (వార్త సంధ్య):** సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణం వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. కాలనీ రోడ్డు హద్దులను ఆక్రమిస్తూ గృహ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తూ అధికార యంత్రాంగంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్లాట్ నెంబర్ 190, రోడ్ నెంబర్ 5లో జరుగుతున్న నిర్మాణంపై టెలిఫోన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 359 గజాల విస్తీర్ణం ఉన్న ఈ ప్లాట్‌లో ఇప్పటికే 200 గజాలు విక్రయించబడగా, మిగిలిన 159 గజాల స్థలంలో మాత్రమే నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే సంబంధిత వ్యక్తులు తమ స్థల హద్దులను దాటి కాలనీ రోడ్డును ఆక్రమిస్తూ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల కాలనీలో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. కాలనీ ఆమోదిత లేఔట్ ప్రకారం రోడ్డుకు 40 అడుగుల వెడల్పు ఉండాల్సి ఉండగా, దానిని 30 అడుగులుగా చూపిస్తూ పత్రాల్లో





అక్రమ మార్పులు చేసి జిహెచ్ఎంసి అధికారులను తప్పుదోవ పట్టించారని అసోసియేషన్ ఆరోపించింది. తప్పుడు డాక్యుమెంట్ల ఆధారంగా అనుమతులు పొందినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ జరుగుతున్న ఈ నిర్మాణం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతుందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తీర్ణం తగ్గిపోతే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వంటి వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉల్లంఘనలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విషయమై కాలనీ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, సెక్రటరీ మధుసూదన్, ట్రెజరర్ ఏజీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు మల్లేశ్వరి యాదవ్, మైపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఏవి దినేష్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులు దయానంద్, సత్యనారాయణ, సోమరాజు, ఆనంద్ రావు, చంద్రశేఖర్, కృష్ణయ్య, మురళీకృష్ణ, నవీన్ చంద్ర, విజయకుమార్, జీవన్, నవనీత్ కుమార్, పృద్వి, కాశీపతి తదితరులు సంఘటితంగా స్పందించారు. సంబంధిత వ్యక్తి విష్ణు వందన (ప్రవీణ్ భార్య)పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని నిర్మాణాన్ని నిలిపివేయాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి స్థల పరిమితులను పరిశీలించి, అక్రమంగా చేపడుతున్న నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను కాపాడటం అధికారుల బాధ్యత అని, నిర్లక్ష్యం కొనసాగితే పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని టెలిఫోన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హెచ్చరించింది. కాలనీలో శాంతి భద్రతలు మరియు సౌకర్యాలు కాపాడాలంటే అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చట్టబద్ధ చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# మూసి వాగులో అక్రమ ఇసుక దందాపై పోలీసుల ఉక్కుపాదం

**20 ట్రాక్టర్లు, జెసిబితో తవ్వకాలు బట్టబయలు**

**రెవెన్యూ ఫిర్యాదుతో కేసు నమోదు**

**అసలు సూత్రధారుల వేట ప్రారంభం**




**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 28; (వార్త సంధ్య):** ప్రకృతిని దోచుకుంటూ కోట్ల రూపాయల అక్రమ దందా సాగిస్తున్న ఇసుక మాఫియాపై అధికార యంత్రాంగం చివరికి ఉక్కుపాదం మోపింది. మూసి వాగును లక్ష్యంగా చేసుకుని నిబంధనలను పూర్తిగా ధిక్కరించి సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు వెలుగులోకి రావడంతో జిల్లాలో కలకలం రేగింది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని అజీంపేట గ్రామ శివారులో ఉన్న మూసి వాగులో శనివారం ఉదయం భారీ స్థాయిలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు రెవెన్యూ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా షాకింగ్ దృశ్యాలు కనిపించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు 20 ట్రాక్టర్లు మరియు ఒక జెసిబి సహాయంతో వాగు గర్భాన్ని తవ్వి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్న అక్రమార్కులు అధికారుల కంటపడ్డారు. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరించి నిర్వహిస్తున్న ఈ అక్రమ తవ్వకాల వెనుక పెద్ద ముఠా పనిచేస్తున్నట్టు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం కలిగించే ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు వెంటనే అడ్డగూడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆలస్యం చేయకుండా ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అక్రమ ఇసుక దందా వెనుక అసలు సూత్రధారులు ఎవరు..? ఎవరి అండదండలతో ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు జరుగుతున్నాయి? అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. అవసరమైతే వాహనాల స్వాధీనం, అరెస్టులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, అక్రమ ఇసుక తవ్వకాల వల్ల మూసి వాగు సహజ ప్రవాహం దెబ్బతింటోందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, వాగు తీరాలు కూలిపోవడం, భవిష్యత్తులో వరదల ముప్పు పెరగడం వంటి ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిని నాశనం చేస్తున్నారని, వెంటనే కఠిన చర్యలు తీసుకుని అక్రమాలకు పూర్తిగా చెక్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఇసుక మాఫియాను ఏ మాత్రం ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల స్వాధీనం, భారీ జరిమానాలు, జైలుశిక్ష తప్పదని హెచ్చరిస్తూ ప్రకృతి పరిరక్షణ విషయంలో రాజీ ఉండదని కఠిన సందేశం ఇచ్చారు.

# అమరావతికి చట్టబద్ధత దిశగా కీలక ముందడుగు

**త్వరలోనే రాజధానిగా ప్రకటిస్తూ రాజపత్రం!**




అమరావతికి చట్టబద్ధత కల్పించాలని విభజన చట్టంలో సవరణ చేయాలని కోరుతూ తీర్మానం- నేటి తీర్మానంపై ఏప్రిల్ 2 లేదా 4వ తేదీల్లో పార్లమెంటులో బిల్లు పెట్టే అవకాశంఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరేందుకు ఈ రోజు (శనివారం) అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు. నిర్వహించనున్నారు. విభజన చట్టంలో సవరణ చేయాలనే తీర్మానాన్ని ఈ సభలో చేయనున్నట్లు సమాచారం. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు 20 మంది సభ్యులు ఈ సమావేశంలో ప్రసంగించే అవకాశం ఉంది. ఈ ప్రత్యేక సమావేశానికి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు హాజరవుతారా లేదా అన్నది సందిగ్ధమే.అమరావతికి చట్టబద్ధత దిశగా కీలక ముందడుగు- త్వరలోనే రాజధానిగా ప్రకటిస్తూ రాజపత్రం (జుుఎ దీష్ఘుతీఫ్)కేంద్రానికి పంపేది నేడే: రాష్ట్ర రాజధానిగా అమరావతి ఖరారుకు తీర్మానం చేయడమే ప్రధాన ఏజెండాగా సాగే ఈ సమావేశంలో.. విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో 'ఎట్ అమరావతి' పదాన్ని చేర్చాలని తీర్మానం చేస్తారు. సబ్‌సెక్షన్ 2లో 'ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గడువు ముగిశాక తెలంగాణకు హైదరాబాద్ రాజధానిగా ఉంటుంది, ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఏర్పాటవుతుంది' అని ఉంది. దానిలో 'ఏపీకి అమరావతిలో నూతన రాజధాని ఏర్పాటవుతుంది" అని చేర్చాలని తీర్మానం చేయనున్నారు.సెక్షన్ 5కి సంబంధించి విభజన చట్టంలో ఇచ్చిన వివరణలో 'ఏపీ సీఆర్‌డీఏ చట్టం-2014 ప్రకారం నోటిఫై చేసిన కేపిటల్ సిటీ ప్రాంతాలతో సహా అమరావతి' అని చేర్చాలని తీర్మానం చేయనున్నారు. తీర్మానాన్ని శాసనసభ ఆమోదించాక, ఈ రోజే కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు సమాచారం. భవిష్యత్ లో అమరావతికి న్యాయపరమైన సమస్యలేవీ రాకుండా ఉండాలని, చిరస్థాయిగా అమరావతి రాజధానిగా కొనసాగేలా, జగన్ లాంటి వ్యక్తులు అధికారంలోకి వచ్చినా అమరావతిని అంగుళం కూడా కదిలించడానికి వీల్లేకుండా చట్టసవరణ చేయనున్నట్లు సమాచారం.రామోజీరావు సూచన: గతంలో టీడీపీ ప్రభుత్వం రాజధానిగా అమరావతి పేరుని ఖరారు చేసింది. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు అమరావతిపై పరిశోధన చేసి, అదే పేరు ఉత్తమమని ప్రభుత్వానికి సూచించారు. ఆయన సూచనను పరిగణనలోకి తీసుకున్న నాటి ప్రభుత్వం 2015 ఏప్రిల్ 1న జరిగిన కేబినెట్ భేటీలో రాజధానికి అమరావతి పేరుని అధికారికం చేసింది.రాజధాని నిర్మాణ పురోగతి: అమరావతి కేంద్రంగా 2016లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలన ప్రారంభించినప్పటికి విభజన చట్టంలో ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌గా పేర్కొనడంతో సాంకేతికంగా అమరావతికి చట్టబద్ధత కల్పించలేదు. ఉమ్మడి రాజధాని గడువు ముగిసిన నేపథ్యంలో అమరావతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరింది. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు విజ్ఞప్తి చేశారు. అమరావతిని రాజధానిగా ఎలా ఎంపిక చేశారు, దానికున్న చారిత్రక నేపథ్యం ఏంటి, 2016 నాటికి రాష్ట్ర పరిపాలన అమరావతి కేంద్రంగానే సాగుతుండటం, రాజధాని నిర్మాణం, అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రానికి నివేదిక అందించింది.2024 జూన్ 2న ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గడువు ముగిసిందని, ఆ రోజు నుంచే అమరావతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దానిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర హోం మంత్రిత్వశాఖ ముసాయిదా కేబినెట్ నోట్‌ని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యయ శాఖలతో పాటు నీతి ఆయోగ్‌కి పంపి అభిప్రాయాలు కోరింది. అలాగే ఈ బిల్లుని ప్రవేశపెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంది..రాజపత్రం: జగన్ ప్రభుత్వం అమరావతిని దెబ్బతీసేందుకు 3 రాజధానుల పేరుతో చేసిన కుట్రలను నేడు అసెంబ్లీ వేదికగా ప్రజల ముందుంచాలని కూటమి నేతలు భావిస్తున్నారు. రైతులు చేసిన ఉద్యమాన్ని అణచివేసేందుకు సాగించిన దమనకాండను చట్టసభ వేదికగా గుర్తుచేయనున్నారు. నేటి తీర్మానం ఏప్రిల్ 2 లేదా 4వ తేదీల్లో పార్లమెంటులో బిల్లు పెట్టే అవకాశం ఉందని కూటమి వర్గాలు అంచనా వేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఆమోదం తర్వాత రాష్ట్ర రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ గెజిట్ విడుదల కానుంది.

# విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం 'స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం'





**విద్యార్థుల ఆరోగ్యం కోసం 'స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం'**

**13-19 ఏళ్ల అందుబాటులోకి రానున్న డిజిటల్ హెల్త్ పోర్టల్**

**ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా దేశంలోనే తొలిసారి ఏర్పాటు**

విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 13 నుంచి 19 ఏళ్ల మధ్య వయసు కలిగిన కౌమారదశలోని విద్యార్థులకు 'స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం' కింద డిజిటల్ వేదికను అందుబాటులోకి తెచ్చింది. చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ఆరోగ్యంపై అవగాహన పెంచే విధంగా ఈ పోర్టల్‌ను రూపొందించింది.విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం 'స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం' విద్యార్థుల ఆరోగ్య కోసం: విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టింది. కౌమారదశలోని విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చేందుకు స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం డిజిటల్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ రూపొందించిన ఈ పోర్టల్‌ను (ఖజూంష్ట్ర- ఝజూ.ఖజూ.స్త్రశీజ.ఱఅ) లో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులోకి తెచ్చారు.జాతీయ ఆరోగ్యమిషన్, రాష్ట్రీయ కిశోర్ స్వాస్థ్య కార్యక్రమం, ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి, మహిళా శిశు సంక్షేమశాఖ, ఎయిమ్స్ మంగళగిరి, యూనిసెఫ్ తదితర సంస్థల భాగస్వామ్యంతో ఈ సమగ్ర డిజిటల్ వేదిక రూపొందించారు. పోర్టల్ ప్రాధాన్యం విద్యార్థులకు వివరించేలా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తున్నారు.అవగాహన పెంచేలా కార్యక్రమాలు: విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన పెంచేలా కార్యక్రమాలను పోర్టల్‌లో రూపొందించారు. జీవక్రియ ఆరోగ్యం, రహదారి భద్రత, హెచ్ఐవీ పై అవగాహన, పోషణ- జీవనశైలి, మానసిక ఆరోగ్యం, రక్తహీనతపై వీడియోలు, ప్రజెంటేషన్స్, డాక్యుమెంట్ల రూపంలో డిజిటల్ పాఠ్యాంశాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.అంతేకాకుండా ఎయిడ్స్ నివారణ, మత్తు పదార్థాల వల్ల దుష్ప్రభావాలు, మానసిక ఆరోగ్యం, మధుమేహం, బాలల హక్కులు- రక్షణ, బాల్య వివాహాల నివారణ, రక్తహీనత, రుతుక్రమ పరిశుభ్రతపై క్విజ్, ఆన్‌లైన్ పరీక్షలు మొదలైనవి ఉంటాయి. ఇందులో ప్రతిభ ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేసేలా ఏర్పాట్లు చేశారు.దేశంలోనే తొలిసారిగా: ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం ను డిజిటలైజ్ చేసి దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా కౌమారదశలోని విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టామని చంద్రబాబు తెలియజేశారు.ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా స్కూల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాంను డిజిటలైజ్ చేసి దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చామని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా 13-19 ఏళ్ల మధ్య కౌమారదశలోని విద్యార్థులకు అవగాహన కల్పించేలా అన్ని రకాలైన చర్యలను చేపట్టామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.గతంలో: ప్రభుత్వ పాఠశాలల్లో సిక్ రూంలను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాఠశాలల్లో అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ప్రాథమిక వైద్య సహాయాన్ని అందించేందుకు ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మార్చి నెల చివరి నాటికి ప్రత్యేక గదుల ఏర్పాటు, వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సమగ్ర శిక్షా అభియాన్ చర్యలు చేపట్టింది.

# తిరుమలకు స్వయంగా రాలేని భక్తుల కోసం 'ఆశీర్వచనం'



**తిరుమల భక్తుల కోసం టీటీడీ వినూత్న సేవలు**

**తపాలాశాఖతో కలిసి అమలుచేస్తున్న ఆశీర్వచనం పథకం**

**2009 లో ప్రారంభమవ్వగా ఇప్పటివరకు ఎంతోమందికి అందించిన వైనం**

తిరుమల తిరుపతి దేవస్థానానికి స్వయంగా రాలేని శ్రీవారి భక్తుల కోసం ఆలయ అధికారులు ప్రత్యేకమైన వివిధ మార్గాల్లో సేవలను అందిస్తోంది. వీటిలో తపాలా శాఖతో కలిసి అమలుచేస్తున్న ఆశీర్వచనం పథకాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని టీటీడీ సూచిస్తోంది. అదే విధంగా ఆశీర్వచనం పథకం కింద భక్తులు తిరుమల దేవస్థానంలో నిర్వహించే వివిధ పథకాలకు హుండీ విరాళాలను ఏ ప్రదేశంలో ఉన్న తపాలాశాఖ కార్యాలయం నుంచైనా సరే మనీ ఆర్డర్ రూపంలో పంపాల్సి ఉంటుంది.2009 లో ప్రారంభం: అనంతరం స్వామివారి భక్తులకు టీటీడీ రసీదు కార్డు, స్వామివారి ఫొటో, అక్షతలను తపాలాశాఖ ద్వారా పంపిస్తుంది. కార్యనిర్వహణాధికారి, టీటీడీ పరిపాలనా భవనం, తిరుపతి -517501 కి నగదును ఆర్డర్ చేయాలి. ప్రస్తుతం ఈ యూపీఐ యుగంలోనూ ఎంతోమంది భక్తులు టీటీడీ కి ఈ విధంగానే అంటే మనీ ఆర్డర్ ద్వారా విరాళాలను సమర్పిస్తున్నారు. ఈ ఆశీర్వచనం పథకాన్ని 2009వ సంవత్సరంలో ప్రారంభించగా ఇప్పటివరకు సుమారు 31.68 లక్షల మంది రూ.49.18 కోట్ల నగదును స్వామివారి హుండీకి అందజేయడం గమనార్హం.తపాలా శాఖ సహకారంతో: అంతేకాకుండా గత సంవత్సరం 1.27 లక్షల మనీ ఆర్డర్లు వచ్చాయి. తద్వారా హుండీకి రూ.3.13 కోట్లు జమయ్యాయి. ఈ ఆశీర్వచనం పథకాన్నే 2018 వ సంవత్సరం నుంచి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సైతం వర్తింపజేశారు. ఇందులో ఇప్పటికి 5,000 కు పైగా భక్తులు వినియోగించుకోవడం విశేషం. వీరందరికీ ఆశీర్వచనం ప్యాకెట్‌ను తపాలా శాఖ అందజేసింది.నూతన వధూవరులకు ఆశీర్వచం: వివాహం చేసుకునేటటువంటి నూతన వధూవరులకు స్వామివారి దీవెనలతో అక్షతలు, కుంకుమ, కంకణం, శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీపద్మావతి అమ్మవారి ఫొటోలతో ఉన్నటువంటి ప్రతులు, అదే విధంగా కల్యాణ సంస్కృతి అనే పుస్తకాన్ని అందజేస్తారు. ఇందుకుగాను ప్రతి సంవత్సరం శుభలేఖలను పంపిన దాదాపు లక్షకుపైగా వధూవరులకు వేంకటేశ్వరస్వామి దీవెనలతో కల్యాణం జరుగుతోంది.అంతేకాకుండా టీటీడీ పరిపాలనా భవనంలో ఉన్నటువంటి తపాలా శాఖ సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ కొత్త జంటలకు స్వామివారి ఆశీస్సులను సిద్ధం చేస్తారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత ఫోన్ నంబర్ 155257 ద్వారా సంప్రదించే అవకాశం ఉంది.

# చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న బస్సును ఢీకొన్న కారు, ముగ్గురు మృతి**

**వరంగల్ జిల్లాకు చెందిన దంపతులతోపాటు కుమార్తె మృతి**

**బెంగళూరు నుంచి తిరుమల వెళ్తుండగా ఘటన**




ఆగి ఉన్న బస్సుని కారు వెనుక నుంచి ఢీకొట్టిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన చిత్తూరు జిల్లాలో శనివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు వీరి కుమార్తె మృతి చెందింది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని శేషాపురం వద్ద ఈ ప్రమాదం జరిగింది.ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి: తెలంగాణలోని వరంగల్‌కు చెందిన శ్రీధర్‌రావు, లక్ష్మీ దంపతులు కుమార్తె ఆద్వికతో కలిసి బెంగళూరులో నివసిస్తున్నారు. వారు బెంగళూరు నుంచి కారులో తిరుమలకు వెళ్తున్నారు. పలమనేరు నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు శేషాపురం వద్ద ఆగి ఉండగా వెనుక నుంచి వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారిగా గుర్తించారు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# తెలంగాణకు చల్లని కబురు

**మూడు రోజుల పాటు వర్ష సూచన!**



గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు అంటే ఈ నెల 30వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. కొన్ని చోట్ల పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రధానంగా ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది.ఇదిలా ఉంటే.. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. పగలంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ఇబ్బందిపడిన నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. శనివారం కూడా నగరంలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దీంతో నగరంలో వాతావరణం మరింత చల్లబడనుంది.

# శ్రీవారి భక్తులకు అలర్ట్

**శ్రీవాణి ట్రస్టు టికెట్ల విధానంలో మార్పులు**




తిరుమల శ్రీవారి ఆన్ లైన్ కరెంటు బుకింగ్‌లో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు టికెట్ల జారీ విధానంలో టీటీడీ కీలక మార్పులు చేసింది. శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ల జారీ విధానంలో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇకపై విరాళం, దర్శనం టికెట్లకు వేర్వేరుగా కాకుండా ఒకే లావాదేవీలో డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త విధానం శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చింది.గతంలో భక్తులు మొదట రూ.10,000 విరాళం చెల్లించి, ఆ తర్వాత రూ.500 దర్శనం టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉండేది. ఈ ప్రక్రియలో విరాళం చెల్లింపు విజయవంతమైనా, సాంకేతిక కారణాల వల్ల దర్శనం టికెట్ ఖరారయ్యేలోపే కోటా పూర్తవడంతో చాలామంది ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు టీటీడీ, విరాళం రూ.10,000, టికెట్ ధర రూ.500 కలిపి మొత్తం రూ.10,500 ఒకేసారి చెల్లించేలా మార్పులు చేసింది.ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ కోటా కింద టీటీడీ ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు 800 శ్రీవాణి టికెట్లను విడుదల చేస్తుంది. భక్తులు ఒకే లావాదేవీలో గరిష్ఠంగా నాలుగు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ చెల్లింపుల ప్రక్రియ కోసం యూనియన్ బ్యాంక్‌తో టీటీడీ ఒప్పందం చేసుకుంది. యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌తో పాటు, మూడు నెలల ముందుగా అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం యథావిధిగా కొనసాగుతుంది.

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషులో

## .. స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..




తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఏ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.


మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రోటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు..

## ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.సమృద్ధిగా యాంటీ ఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి




బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# కేజీఎఫ్ రేంజ్‌లో ఏపీలో బంగారు గని..!



ఎవ్వరికీ తెలియకుండా సైలెంట్‌గా కానిచ్చేస్తున్నారు!

భారతదేశం అంటేనే బంగారానికి పెట్టింది పేరు. ప్రపంచంలోనే అత్యధికంగా పసిడిని వినియోగించే దేశాల్లో మనం ముందుంటాం. కానీ, మన అవసరాలకు సరిపడా బంగారాన్ని మనం ఉత్పత్తి చేయలేకపోతున్నాం. ఏటా సుమారు 800 టన్నులకు పైగా బంగారాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అయితే, ఈ పరిస్థితిలో ఇప్పుడు ఒక పెద్ద మార్పు రాబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని జొన్నగిరిలో దేశంలోనే మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గని తన కార్యకలాపాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రైవేట్ రంగంలో ఇంత పెద్ద ఎత్తున పసిడి ఉత్పత్తి జరగడం ఇదే తొలిసారి.జొన్నగిరి ప్రాజెక్ట్: దశాబ్దాల స్తబ్దతకు ముగింపుభారతదేశంలో బంగారు గనుల చరిత్ర అంటే మనకు కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ , హట్టి గనులు మాత్రమే గుర్తొస్తాయి. 1880లో ప్రారంభమైన కేజీఎఫ్ 2001లో మూతపడగా 1947 నుంచి హట్టి గనులు మాత్రమే మన దేశానికి ప్రధాన వనరుగా ఉన్నాయి. ఇప్పుడు దాదాపు ఎనిమిది దశాబ్దాల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. ఇది కేవలం ఒక మైనింగ్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు, భారత ఆర్థిక వ్యవస్థలో ఒక కీలకమైన మలుపు.ప్రైవేట్ రంగం ఆధ్వర్యంలో పసిడి ఉత్పత్తిఈ ప్రాజెక్టును 'జియోమైసూర్ సర్వీసెస్' అనే ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోంది. దీనికి త్రివేణి ఎర్త్‌మూవర్స్, లాయిడ్స్ మెటల్స్ , డెక్కన్ గోల్డ్ మైన్స్ వంటి దిగ్గజ సంస్థలు అండగా ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ విశేషం ఏమిటంటే ఇక్కడ కేవలం బంగారాన్ని తవ్వి తీయడమే కాకుండా అక్కడే శుద్ధి చేసి, సొంత బ్రాండ్ పేరుతో నేరుగా జ్యువెలరీ వ్యాపారులకు విక్రయించాలని కంపెనీ భావిస్తోంది. దీనివల్ల ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక బంగారు వర్తకులకు నాణ్యమైన పసిడి అందుబాటులోకి వస్తుంది.ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికలుప్రస్తుతం ఈ గనిలో ప్రయోగాత్మక ఉత్పత్తి జరుగుతోంది. త్వరలోనే వాణిజ్య పరంగా ఉత్పత్తిని ప్రారంభించనున్నారు.2027 నాటికి లక్ష్యం: ఏడాదికి సుమారు 600 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేయాలని కంపెనీ భావిస్తోంది.దీర్ఘకాలిక లక్ష్యం: అన్ని అనుమతులు వస్తే ఏడాదికి ఏకంగా 2 టన్నుల బంగారాన్ని తీయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఒకవేళ ఈ 2 టన్నుల లక్ష్యం నెరవేరితే, కర్ణాటకలోని హట్టి గనులను దాటేసి జొన్నగిరి ప్రాజెక్ట్ భారతదేశంలోనే అతిపెద్ద బంగారు ఉత్పత్తి కేంద్రంగా అవతరిస్తుంది.భారత్ ఎందుకు వెనుకబడింది ఒకప్పుడు అంటే 1970-80 కాలంలో భారత్ ఏటా 5 టన్నుల వరకు బంగారాన్ని ఉత్పత్తి చేసేది. కానీ ఇప్పుడు మన ఉత్పత్తి కేవలం 1.5 టన్నులకే పరిమితమైంది. అదే సమయంలో చైనా ఏటా 400 టన్నులు, ఆస్ట్రేలియా 350 టన్నుల వరకు ఉత్పత్తి చేస్తున్నాయి. మన దేశంలో విధానపరమైన లోపాలు, బ్యూరోక్రాటిక్ అడ్డంకులు , ఇతర ఖనిజాలపై (బొగ్గు, ఇనుము) ఎక్కువ శ్రద్ధ పెట్టడం వల్ల పసిడి ఉత్పత్తి వెనుకబడిందని నిపుణులు చెబుతున్నారు.దిగుమతుల భారం తగ్గుతుందాప్రస్తుతం అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల బంగారం దిగుమతులు భారంగా మారాయి. ఇలాంటి సమయంలో మన దేశంలోనే బంగారు గనులను ప్రోత్సహిస్తే విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. జొన్నగిరి వంటి ప్రాజెక్టులు విజయవంతమైతే, కేజీఎఫ్ వంటి పాత గనులను కూడా పునరుద్ధరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసే అవకాశం ఉంది. భారతదేశంలో ఇంకా సుమారు 100 టన్నుల బంగారు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఈ నిల్వలను సరైన రీతిలో వెలికితీస్తే, పసిడి కోసం మనం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం క్రమంగా తగ్గుతుంది.

# రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్ ఇకపై వీరికి జీవితాంతం ఫ్రీ జర్నీ!




భారతదేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడే వీరులకు కేంద్ర ప్రభుత్వం ఒక గొప్ప గౌరవాన్ని ప్రకటించింది. గ్యాలంట్రీ అవార్డులు పొందిన సైనికులు , వారి కుటుంబ సభ్యులకు భారతీయ రైల్వేలో జీవితాంతం ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తూ గురువారం కీలక ఉత్తర్వులు జారీ అయ్యాయి. సాధారణంగా మనం ఎక్కడికైనా వెళ్లాలంటే భారీ ధరలు పెట్టి ట్రైన్ టికెట్స్ కొంటాం. కానీ, ఇప్పుడు ఈ ప్రత్యేక విభాగం వారికి ఆ అవసరం ఉండదు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ క్రింది గ్యాలంట్రీ అవార్డు గ్రహీతలు ఉచిత ప్రయాణానికి అర్హులు..సేన మెడల్ పొందిన వారు.నౌ సేన మెడల్ గ్రహీతలు.వాయు సేన మెడల్ గ్రహీతలు.వీరితో పాటు వారి జీవిత భాగస్వాములు (భర్త లేదా భార్య) కూడా ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. ఒకవేళ అవార్డు గ్రహీత మరణిస్తే, వారి భార్య లేదా భర్త (పునర్వివాహం చేసుకోనంత వరకు) ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వాడుకోవచ్చు. అలాగే, పెళ్లి కాని అమరవీరుల తల్లిదండ్రులు కూడా ఈ పథకం కింద ఉచితంగా ప్రయాణించవచ్చు.ఏ కోచ్‌లలో ప్రయాణించవచ్చుఅర్హులైన వారు ఒక తోడు తో కలిసి భారతీయ రైల్వేలోని ఈ క్రింది తరగతుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు..ఫస్ట్ క్లాస్ ( (సెకండ్ ఏసీ)అగ్నివీర్‌లు, మాజీ సైనికులకు ఉద్యోగాల జాతరఉచిత ప్రయాణంతో పాటు, పదవీ విరమణ చేసిన సైనికులకు , అగ్నివీర్‌లకు రైల్వేలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. ఇందుకోసం ఇండియన్ ఆర్మీ , రైల్వే శాఖ మధ్య ఒక చారిత్రక ఒప్పందం కుదిరింది.రిజర్వేషన్లు: లెవల్-1 పోస్టుల్లో మాజీ సైనికులకు 20%, అగ్నివీర్‌లకు 10% రిజర్వేషన్ కల్పించారు. లెవల్-2 , అంతకంటే పై స్థాయి పోస్టుల్లో వరుసగా 10% , 5% కోటాను కేటాయించారు.భారీ వేకెన్సీలు: 2024 , 2025 సంవత్సరాల్లో మొత్తం 14,788 పోస్టులను మాజీ సైనికుల కోసం కేటాయించినట్లు రైల్వే శాఖ తెలిపింది.కాంట్రాక్ట్ నియమకాలు: రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ పూర్తయ్యే వరకు మాజీ సైనికులను 'పాయింట్స్‌మెన్ (గ్రాశీఱత్‌ంఎవఅ)'గా కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకోవాలని నిర్ణయించారు.దేశ సేవలో నిమగ్నమైన వారిని గౌరవించడం , వారి భవిష్యత్తుకు భరోసా కల్పించడం కోసం రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎంతో ప్రశంసనీయం. మీరు లేదా మీ కుటుంబంలో ఎవరైనా ఈ అవార్డులు పొంది ఉంటే, వెంటనే రైల్వే వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు చూసుకుని ఈ ప్రయోజనాన్ని పొందండి. ఇకపై వారు ఎక్కడికైనా వెళ్లాలంటే పాత పద్ధతిలో ట్రైన్ టికెట్స్ కోసం డబ్బులు ఖర్చు చేయాల్సిన పని లేదు.

# కేంద్రం పన్ను తగ్గించాక మీ నగరంలో రేట్లు మారాయో లేదో చూడండి!




దేశవ్యాప్తంగా వాహనదారులకు ఒకవైపు ఊరట, మరోవైపు ఆందోళన కలిగించే వార్తలు అందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గురువారం పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీని లీటరుకు రూ. 13 నుండి రూ. 3 కి తగ్గించింది. అలాగే డీజిల్‌పై ఉన్న రూ. 10 పన్నును పూర్తిగా సున్నాకి చేర్చింది. అయితే ఈ భారీ పన్ను కోత తర్వాత కూడా సామాన్యులకు బంకుల వద్ద పెట్రోల్ ధరల లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో, ప్రభుత్వ రంగ చమురు సంస్థల నష్టాలను పూడ్చుడానికే ఈ పన్ను తగ్గింపు నిర్ణయం దోహదపడుతోంది.తమ ధరలను ఈ క్రింది విధంగా స్థిరంగా ఉంచాయి..హైదరాబాద్: ఇక్కడ పెట్రోల్ ధర లీటరుకు రూ.107.46 ఉండగా, డీజిల్ ధర రూ.95.70 గా ఉంది.న్యూఢిల్లీ: దేశ రాజధానిలో పెట్రోల్ లీటరుకు రూ.94.77, డీజిల్ రూ.87.67 కు లభిస్తోంది.ముంబై: ఆర్థిక రాజధానిలో పెట్రోల్ ధర రూ.103.54 కాగా, డీజిల్ ధర రూ.90.03 గా నమోదైంది.బెంగళూరు: ఇక్కడ పెట్రోల్ ధర లీటరుకు రూ.102.92 , డీజిల్ ధర రూ.90.99 గా ఉంది.చెన్నై: తమిళనాడు రాజధానిలో పెట్రోల్ రూ.100.84, డీజిల్ రూ.92.39 పలుకుతోంది.కోల్‌కతా: ఇక్కడ పెట్రోల్ ధర లీటరుకు రూ.105.45 ఉండగా, డీజిల్ రూ.92.02 గా ఉంది.అహ్మదాబాద్: గుజరాత్ నగరంలో పెట్రోల్ లీటరుకు రూ.94.29, డీజిల్ రూ.89.95 కు అందుబాటులో ఉంది.ప్రైవేట్ బంకుల్లో పెరిగిన భారంప్రభుత్వ సంస్థలు ధరలను స్థిరంగా ఉంచినప్పటికీ, ప్రముఖ ప్రైవేట్ చమురు సంస్థ 'నయారా ఎనర్జీ' తన ధరలను పెంచింది. పెట్రోల్‌పై రూ. 5 , డీజిల్‌పై రూ. 3 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ఖర్చులను తట్టుకోవడానికే ఈ పెంపు అని సంస్థ స్పష్టం చేసింది. అయితే రిలయన్స్-బీపీ వంటి సంస్థలు ప్రస్తుతానికి పాత ధరలనే కొనసాగిస్తున్నప్పటికీ, ప్రతి లీటరుపై భారీగా నష్టపోతున్నట్లు సమాచారం.రికార్డు స్థాయికి పడిపోయిన రూపాయి విలువఇంధన ధరల ఆందోళనల మధ్య భారత రూపాయి విలువ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్టానికి పడిపోయింది. శుక్రవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి విలువ 94.15 మార్కుకు చేరుకుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన ఫిబ్రవరి 28 నుండి ఇప్పటివరకు రూపాయి విలువ 3.5 శాతం క్షీణించింది. ముడి చమురు ధరలు బ్యారెల్ వి100 దాటి ఉండటం , డాలర్‌కు విపరీతమైన డిమాండ్ పెరగడమే ఇందుకు ప్రధాన కారణం.రూపాయి బలహీనపడటం వల్ల మనం దిగుమతి చేసుకునే ముడి చమురు ధర మరింత ప్రియం అవుతుంది. ఇది భవిష్యత్తులో పెట్రోల్ ధరల పై మరింత ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. ప్రస్తుతం చమురు సంస్థలు , ప్రభుత్వం ఈ భారాన్ని భరిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడకపోతే సామాన్యుడిపై భారం పడక తప్పదు.


## ఐఫోన్ 18 ప్రో సిరీస్ వచ్చేస్తోంది! ఇండియాలో ధర ఎంతంటే



సాధారణంగా ప్రతి ఏటా ఆపిల్ తన కొత్త ఐఫోన్ సిరీస్ ను లాంచ్ చేస్తూనే ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్లో ఐఫోన్ 17 సిరీస్ సక్సెస్‌ఫుల్ గా రన్ అవుతుండగా త్వరలోనే తర్వాతి సిరీస్ ఐఫోన్లు రాబోతున్నాయి. వీటి ధరలు ఇంకా ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.టెక్ లవర్స్ అంతా ఇప్పుడు ఐఫోన్ 18 ప్రో, ఐ ఫోన్ 18 ప్రో మాక్స్ మోడల్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్లో ఐఫోన్ 17 సిరీస్ ఒక ఊపు ఊపుతుండగా, అప్పుడే అందరిలో 18 సెగ మొదలైపోయింది. 'ఈసారి కొత్తగా ఏముంటుంది డిజైన్ మారుతుందా అసలు ఆ ధరకి ఇది వర్త్ ఏనా?' అంటూ సోషల్ మీడియాలో చర్చలు నడుస్తున్నాయి. మీరు కూడా కొత్త ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే కొంచెం ఆగండి! రాబోయే ఐఫోన్ 18 ప్రో సిరీస్ గురించి బయటకు వచ్చిన ఆసక్తికరమైన లీకులు, దాని ధరలు, ఫీచర్లు చూసి నిర్ణయం తీసుకోండి.కొత్తగా ఏం రాబోతోందిఈసారి ఆపిల్ తన ప్రో మోడల్స్‌లో కొన్ని కీలక మార్పులు చేస్తోంది. ముఖ్యంగా 18 లో సరికొత్త 20 ప్రో చిప్‌సెట్‌ను వాడనున్నారు. ఇది యొక్క 2-నానోమీటర్ టెక్నాలజీతో తయారవుతోంది. దీనివల్ల ఫోన్ పెర్ఫార్మెన్స్ 15 శాతం పెరగడమే కాకుండా బ్యాటరీ లైఫ్ 30 శాతం వరకు మెరుగవుతుందని అంచనా. అంటే, మీరు ఒకసారి ఫోన్ కొంటే అది కనీసం 4-5 ఏళ్ల పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తుంది, ఇది లాంగ్ టర్మ్ యూజర్లకు మంచి విషయం.డిజైన్, కెమెరా: అదిరిపోయే అప్‌డేట్స్డిజైన్ పరంగా ఆపిల్ మళ్ళీ అల్యూమినియం ఫినిషింగ్‌కు మొగ్గు చూపుతోంది. అంతేకాకుండా బర్గండీ , కాఫీ బ్రౌన్ వంటి సరికొత్త కలర్స్‌లో ఈ ఫోన్ అందుబాటులోకి రావచ్చు. కెమెరా విషయానికి వస్తే, 48-మెగాపిక్సెల్ ట్రిపుల్ కెమెరా సెటప్‌తో పాటు 'వేరియబుల్ అపెర్చర్' ఫీచర్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ , వీడియో కంటెంట్ క్రియేట్ చేసే వారికి ఇది ఒక గొప్ప అసెట్ లాంటిది.వాల్యూ ఫర్ మనీయేనాగతేడాది ఐఫోన్ 17 ప్రో ధర రూ. 1,34,900 గా ఉండగా, 17 ప్రో మాక్స్ ధర రూ. 1,49,900 గా ఉంది. 18 విషయంలో కూడా ధరలు దాదాపు ఇవే రేంజ్‌లో ఉండవచ్చు.రీసేల్ వాల్యూ: ఐఫోన్లకు మార్కెట్లో రీసేల్ వాల్యూ చాలా ఎక్కువ. మీరు రెండేళ్ల తర్వాత ఫోన్ మార్చాలనుకున్నా మంచి ధర లభిస్తుంది.ఫోల్డబుల్ మోడల్: ఈసారి ఐఫోన్ 18 సిరీస్‌తో పాటు ఆపిల్ తన మొట్టమొదటి ఫోల్డబుల్ ఫోన్‌ను కూడా లాంచ్ చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.కొనాలా వద్దాఒకవేళ మీరు పాత ఐఫోన్ వాడుతుంటే లేదా మీ ప్రొఫెషనల్ వర్క్ కోసం టాప్-ఎండ్ పెర్ఫార్మెన్స్ కావాలనుకుంటే, 18 కోసం వెయిట్ చేయడం మంచి నిర్ణయం. త్వరలో ఇది ఇండియాలో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. క్రెడిట్ కార్డ్ ఆఫర్లు, నో-కాస్ట్ వంటి ఫైనాన్షియల్ ఆప్షన్లను వాడుకుంటే.. ఈ భారీ ధర కూడా సామాన్యులకు అందుబాటులోకి రావొచ్చు.

## స్కూల్ మానేస్తే రూ. 2.8 కోట్లు ఇస్తామన్నారు

**కానీ, ఈ 16 ఏళ్ల కుర్రాడు ఏం చేశాడో చూడండి!**



సోషల్ మీడియాలో రోజుకు ఎన్నో సక్సెస్ స్టోరీలు చూస్తుంటాం. కానీ కొన్ని కథలు మాత్రమే మనల్ని ఆలోచింపజేస్తాయి, స్ఫూర్తినిస్తాయి. ప్రస్తుతం ఇంటర్నెట్ లో ట్రెండింగ్ (ఀతీవఅఎఱఅస్త్ర) లో ఉన్న ఒక 16 ఏళ్ల కుర్రాడి కథ కూడా అలాంటిదే. అమెరికాలోని మేరీల్యాండ్‌లో నివసిస్తున్న భారతీయ మూలాల విద్యార్థి రుద్రోజస్ కున్వర్.. తన తెలివితేటలతో ఏకంగా రూ. 2.8 కోట్ల (3,00,000 డాలర్లు) భారీ ఆఫర్ ను తృణీకరించి వార్తల్లో నిలిచాడు. అసలేం జరిగిందంటే..రుద్రోజస్ తన హైస్కూల్ చదువుతో పాటే 'ఎవియన్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ను ప్రారంభించాడు. దీని పనితీరు చూసి ముగ్ధుడైన ఒక వెంచర్ క్యాపిటలిస్ట్, రుద్రోజస్ కు ఒక బంపర్ ఆఫర్ ఇచ్చాడు. స్కూల్ మానేసి పూర్తిస్థాయిలో ఈ స్టార్టప్ పై దృష్టి పెడితే రూ. 2.8 కోట్లు పెట్టుబడి పెడతానని ఆఫర్ చేశాడు. కానీ, చదువుపై ఉన్న మక్కువతో, తన స్టార్టప్ ను సహజ సిద్ధంగా ఎదగనివ్వాలనే పట్టుదలతో ఆ భారీ మొత్తాన్ని రుద్రోజస్ సున్నితంగా తిరస్కరించాడు.రైతులకు వరంగా మారిన టెక్నాలజీరుద్రోజస్ తయారు చేసిన ఈ టూల్ రైతుల పాలిట వరంలా మారింది. సాధారణంగా రైతులు పొలాల్లో చీడపీడలను గుర్తించడానికి లేదా నీటి అవసరాలను అంచనా వేయడానికి కేవలం అంచనాలపైనే ఆధారపడతారు. దీనివల్ల కొన్నిసార్లు పంట నష్టం జరుగుతుంది.డ్రోన్ టెక్నాలజీ: రుద్రోజస్ రూపొందించిన 'ఎవియన్' ప్లాట్‌ఫామ్, సాధారణ డ్రోన్ల ద్వారా తీసిన ఫోటోలను విశ్లేషిస్తుంది.ఖచ్చితమైన సమాచారం: పొలంలో ఏ భాగానికి నీరు అవసరం? ఎక్కడ ఎరువులు వేయాలి ఏ మొక్కలకు వ్యాధి సోకింది అనే విషయాలను ఈ స్పష్టంగా చెబుతుంది.తక్కువ ఖర్చు: ఖరీదైన పరికరాలు లేకుండానే, సరసమైన ధరలో దొరికే డ్రోన్లతో రైతులు తమ పంట ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.స్ఫూర్తిదాయక ప్రయాణంఒక స్థానిక కార్యక్రమంలో రైతులతో మాట్లాడినప్పుడు వారు ఎదుర్కొంటున్న సమస్యలను రుద్రోజస్ గమనించాడు. సాంకేతికతను సామాన్యుడికి చేర్చాలనే ఉద్దేశంతోనే ఈ స్టార్టప్‌ను మొదలుపెట్టాడు. నేడు ఈ స్టార్టప్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న రైతుల ఉత్పాదకతను పెంచడంలో సహాయపడుతోంది.కేవలం డబ్బు వెనుక పరిగెత్తే ఈ రోజుల్లో, రుద్రోజస్ తీసుకున్న నిర్ణయం నిజంగా అభినందనీయం. 'ముందు నా చదువు పూర్తి చేయాలి, ఆ తర్వాతే వ్యాపారం' అనే అతని స్పష్టత నేటి యువతకు ఒక గొప్ప పాఠం. తన స్టార్టప్‌ను కేవలం లాభాల కోసం కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులకు మేలు చేసేలా తీర్చిదిద్దడం విశేషం. ఇలాంటి కుర్రాళ్ళు టెక్నాలజీని సామాన్యుడికి చేరువ చేస్తే, రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగం రూపురేఖలే మారిపోతాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఈ చిన్నారి మేధావి కథ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.


RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య





# నిజంగా ఇది నమ్మశక్యం కానీ విషయం

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి జరిగి అప్పుడే నెల రోజులు గడిచిపోయింది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరిద్దరూ ఒక్కటైన సంగతి మనందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెళ్లి ఫొటోలను షేర్ చేస్తూ, తన మనసులోని మాటలను ఎంతో ప్రేమగా బయటపెట్టింది. “పెళ్లి జరిగి అప్పుడే ఒక నెల అయిపోయిందంటే నేను నమ్మలేకపోతున్నాను. పెళ్లి అనేది నాకు ఎప్పుడూ ఒక కలలా అనిపించేది, కానీ ఇప్పుడు అది నిజమై నెల రోజులు పూర్తి చేసుకున్నాం” అంటూ రష్మిక తన ఆనందాన్ని పంచుకుంది. ఈ పెళ్లి ప్రయాణంలో తనకు తోడుగా నిలిచిన కొందరు మహిళలను ఆమె రక్షక దేవతలు అని పిలుస్తూ కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యంగా తన స్నేహితురాలు ఐశ్వ గురించి చెబుతూ.. “నువ్వు నాకు ఎన్నో ఏళ్లుగా ఒక కొండంత అండగా నిలిచావు. బయట ఎవరికీ చెప్పుకోలేని ఎన్నో విషయాల్లో నువ్వు నాకు తోడుగా ఉన్నావు. నా మనసులో బాధను ఎవరూ అర్థం చేసుకోలేకపోయినా, నువ్వు మాత్రం నా పక్కనే ఉండి ధైర్యం చెప్పేదానివి. ఈ పెళ్లి ఇంత బాగా జరగడానికి కారణం నువ్వే” అని ఎమోషనల్ అయ్యింది. ఈ పెళ్లి వేడుకను అద్భుతంగా ప్లాన్ చేసిన ప్రియ మాగంటి, అర్పిత మరియు ఈవెంట్ టీమ్‌కు కూడా రష్మిక ప్రత్యేకంగా థాంక్స్ చెప్పింది. “మా ఆలోచనలు కొంచెం వెరైటీగా, పాత పద్ధతులకు భిన్నంగా ఉన్నా సరే.. మీరు ఒక్కసారి కూడా కాదు అనకుండా మా కలను నిజం చేశారు. మా కుటుంబ సభ్యులందరికీ మీ పనితనం చాలా బాగా నచ్చింది” అని ప్రశంసలు కురిపించింది. చివరగా, “మిగతావన్నీ మర్చిపోయి ఈ రోజులను ఎంజాయ్ చేయండి అని చెప్పిన మీ అందరి వల్లే నేను ప్రశాంతంగా ఉండగలిగాను. మీరే నా చిన్న ప్రపంచం” అంటూ రష్మిక పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక అది చూసిన నెటిజన్లు రెడ్ హార్ట్ సింబల్స్ షేర్ చేస్తున్నారు.



# అంజి సినిమా నుండి నన్ను అందుకే తీసేసారు

మెగా బ్రదర్ నాగబాబు కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటిగా గుర్తింపును సంపాదించుకున్న ఈమె ప్రస్తుతం వరుస సినిమాలను నిర్మిస్తూ నిర్మాతగా ముందుకు సాగుతోంది. తాజాగా ఈమె ‘రాకాస’ చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈమె వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటోంది. తాజా ఇంటర్వ్యూలో భాగంగా ఈమెకు – మీరు చాలా చిన్న వయసులో ఉన్న సమయంలో చిరంజీవి హీరోగా నటించిన ‘అంజి’ చిత్రంలో ఒక పాత్రలో నటించారు కదా? ఆ తర్వాత ఎందుకు మీ పాత్రను చిత్రం నుండి తీసేశారు?– అనే ప్రశ్న ఎదురైంది. దానికి నిహారిక స్పందిస్తూ? ‘అంజి’ సినిమాలో చాలామంది చిన్న పిల్లలు ఉంటారు. అందులో నేను ఒక పాత్ర చేశాను. నాపై ఐదు నుంచి ఏడు రోజుల పాటు షూటింగ్ కూడా చేశారు. ఆ తర్వాత సినిమా కథ మారడం వల్ల అంత చిన్న పాప సినిమాలో ఉండకూడదు, కాస్త పెద్దవాళ్లు అయితే బెటర్ అనే నిర్ణయానికి మూవీ బృందం వచ్చింది. నాకు అప్పుడు సరిగ్గా మాటలు కూడా రావు. దాంతో నా పాత్రను తీసేసి వేరే వాళ్లను పెట్టుకున్నారు. ఇక నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి గారిని అనేకసార్లు కనీసం డిలీట్ చేసిన ఆ ఫుటేజ్ అయినా ఇవ్వండి సార్ అని అడిగాను. కానీ అది ఎక్కడా దొరకలేదు అని నిహారిక సమాధానం ఇచ్చింది. ‘అంజి’ చిత్రంలో నిహారిక తండ్రి నాగబాబు కీలక పాత్రలో నటించారు. ఇకపోతే చిరంజీవి హీరోగా రూపొందిన ‘సైరా నరసింహారెడ్డి’ చిత్రంలో నిహారిక ఓ చిన్న పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

# సెన్సార్ పూర్తి చేసుకున్న ‘రాకాస’



సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న హర్రర్ కామెడీ చిత్రం ‘రాకాస’ ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి ‘యు/ఎ’ సర్టిఫికేట్ మంజూరు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. హర్రర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది. మానస శర్మ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను, రోహిణి, అనూప్ సింగ్, వాసు ఇంటూరి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, జీ స్టూడియోస్ బ్యానర్లపై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.

# నిర్మాతగా రామ్ పోతినేని సోదరుడు?



సినిమా ఇండస్ట్రీలో హీరోలుగా కొనసాగుతున్న వారి బంధువులు కూడా పరిశ్రమలోకి అడుగుపెట్టడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. టాలీవుడ్‌లో తనకంటూ హీరోగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో రామ్ పోతినేని ఒకరు. ఈయన చాలాకాలంగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. తాజా సమాచారం ప్రకారం, రామ్ పోతినేని సోదరుడు కృష్ణ పోతినేని కూడా సినిమా పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈయన నిర్మాతగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారని సమాచారం. చాలా కాలంగా రామ్‌తో ఒక సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అందుకు సరైన అవకాశం రాలేదని తెలిసింది. ఇక రామ్ పోతినేని తదుపరి చిత్రానికి కృష్ణ పోతినేని నిర్మాతగా బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని లోగి విఘ్నేష్ దర్శకత్వంలో తెరకెక్కించనున్నట్లు సమాచారం. అదే విధంగా, ఈ సినిమాలో ఫహద్ ఫాసిల్ మరియు అనిరుధ్ రవిచందర్ వంటి భారీ క్రేజ్ కలిగిన ప్రముఖులు కూడా భాగం కానున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# డాన్స్ అంటే చాలా భయం

యాంగ్రీ యంగ్ మ్యాన్ రాజశేఖర్ తాజాగా శర్వానంద్ హీరోగా రూపొందిన ‘బైకర్’ చిత్రంలో కీలక పాత్రలో నటించాడు. దాంతో ఈయన వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను హీరోగా బిజీగా కొనసాగుతున్న సమయంలో ఏ విషయంలో ఎక్కువగా ఇబ్బంది పడ్డానో చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... “నేను ఎన్నో సినిమాల్లో మాస్ పాత్రల్లో నటించాను. యాక్షన్ సన్నివేశాల్లో నటించడం నాకు చాలా ఈజీగా అనిపించేది. ఎంత కష్టమైన యాక్షన్ బ్లాక్ అయినా చాలా సులువుగా చేసేవాడిని. కానీ డాన్స్ విషయానికి వస్తే మాత్రం నాకు చాలా భయం వేసేది. సాధారణంగానే నా బాడీలో రిథమ్ ఉండదు. దాంతో చిన్న చిన్న మూమెంట్స్ కూడా వేయడానికి చాలా ఇబ్బంది పడేవాడిని. కొన్ని సందర్భాల్లో డాన్స్ మాస్టర్లు నాకు ఒక స్టెప్ ఇస్తే, దానిని నేను గంటల తరబడి ప్రాక్టీస్ చేసి చేసేవాడిని. ఇక అలా ఎంతో కష్టపడి చేయడం వల్ల కొన్ని సంవత్సరాలకు డాన్స్ కాస్త ఈజీ అయ్యింది. ఏదేమైనా నా కెరీర్‌లో డాన్స్ అనేది కాస్త కష్టంగానే ఉండేది” అని రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చాడు. ఇలా ఈ నటుడు తనకు డ్యాన్స్ రాదనే విషయాన్ని ఏమాత్రం మొహమాటం లేకుండా చెప్పడంతో, చాలామంది రాజశేఖర్ చాలా గ్రేట్... ఉన్నది ఉన్నట్లుగా క్లియర్‌గా చెప్పారని ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఈయన కీలక పాత్రలో నటించిన ‘బైకర్’ చిత్రం మంచి విజయం సాధిస్తే, రాజశేఖర్‌కు వరుసగా తెలుగు చిత్రాల్లో అవకాశాలు దక్కుతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.